వినూత్నరీతిలో స్కూల్ స్వీపర్స్ నిరసన

భువనగిరి: స్థానిక జెడ్పీ కార్యాలయం ముందు తమకు కనీస వేతనం ఇవ్వాలని కోరుతూ పాఠశాల స్వీపర్స్ ఒంటి కాలుపై నిలబడి వినూత్న రీతిలో గురువారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా స్కూల్ స్వీపర్స్(సీఐటీయూ అనుబంధం) సంఘం జిల్లా అధ్యక్షులు గాదె చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి వడ్డమాను నర్సింహ మాట్లాడారు.స్కూల్ స్వీపర్లకు నెలకు రూ.1623 నుండి రూ.4 వేలు చెల్లిస్తున్నారన్నారు.నేడు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసవేతనం రూ. 27 వేలు చెల్లించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత తమ బతుకుల్లో మార్పు వస్తుందని ఆశించామన్నారు. కానీ నేటికి చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతున్నా మన్నారు. అర్ధాకలితో మా కుటుంబాలు అలమటిస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్‌స్వీపర్స్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బైరు జంగయ్య,సహాయకార్యదర్శి వెంకటేష్,కోశాధికారి తుమూకుంట రమేష్, కార్యవర్గ సభ్యులు బాలమణి, తడక భిక్షపతి, మల్లెల స్వామి, వి.భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.


అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 07 జులై 2023

ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుకు ఉత్తర్వుల పట్ల హర్షం

ఆలేరుటౌన్ : ఆలేరు నియోజకవర్గం లోని యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టకు ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు, గుట్టలో నిర్మిస్తున్న 100 పడకల ఆస్పత్రికి అనుసంధానం చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొనడం పట్ల ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి గురువారం హర్షం వ్యక్తం చేశారు.గతంలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లను కలిసి యాదగిరిగుట్టలో వైద్య కళాశాల ఏర్పాటు ఆవశ్యకతను వివరించినట్లు తెలిపారు.త్వరలో గుట్టలో కళాశాల ఏర్పాటుకు కావాల్సిన స్థలాన్ని సేకరించి ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డిలకు ప్రభుత్వ విప్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యమ రూపాన్ని ముందుకు తీసుకొస్తున్న ప్రభుత్వాలు

- పాములు, తేళ్లతో జీవిస్తున్న పేదలు
- ఒక్క రంగంలోనూ కనీస వేతనాలు సవరించలేదు
- ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ సిగ్గుతో తలదించుకునే జీవో
- సీపీఐ(ఎం) పోరాటాల నిర్మాణానికి సిద్ధంగా ఉంది
- విలేకర్ల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్రంలో ఒకవైపు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, మరోవైపు కార్మిక కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ ఉద్యమిస్తున్నారని, ఉద్యమ రూపాన్ని ప్రభుత్వాలు ముందుకు తీసుకొస్తున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య, జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒకవైపు ఇండ్ల స్థలాలు సమస్య.. మరోవైపు కార్మికులకు కనీస వేతనాల సమస్య ముందుకు వస్తుందని ఈ రెండు లక్షలాది నిరుపేదలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు.గురువారం జిల్లాకేంద్రంలో సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు అనంతరం వారు ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 30 లక్షల మంది ఇల్లు వాకిలి లేని పేదవాళ్లు ఉన్నట్లు తేలిందని పేర్కొన్నారు. డబల్ బెడ్ రూమ్ లకు 13 లక్షల మంది దరఖాస్తులు చేస్తే మూడు లక్షలు ఇల్లు కట్టి 33 వేల ఇచ్చారని ఎద్దేవ చేశారు. గృహలక్ష్మి పథకం పేరుతో ప్రజల దృష్టిని మరలిస్తున్నారని గృహలక్ష్మి పథకం ఆచరణలో ఎవరికి వర్తించదని ఇండ్ల సమస్యను పూర్తిగా వదిలివేయడం తప్ప మరొకటి కాదని అన్నారు. ఉన్న ఖాళీ స్థలాలను రియల్ ఎస్టేట్ గద్దలు ఆక్రమించుకుంటున్న నేపథ్యంలో ప్రజలలో ఆందోళన మొదలైందన్నారు.కేంద్రం కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు మీద 2022 డిసెంబర్ 31 నాటికి అందరికీ ఇల్లు కట్టిస్తామని ఎవరికి ఇవ్వలేదని విమర్శించారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేసినా జానెడు జాగా కూడా మిగలదని పేదలకు భయం మొదలైందన్నారు.రాష్ట్రంలో 26 జిల్లాలకు ఉద్యమం విస్తరించిందని 19 జిల్లాలలో 64 కేంద్రాలలో లక్ష కుటుంబాలకు పైగా గుడిసెలు వేసుకున్నారని పేర్కొన్నారు.

కొన్ని ప్రాంతాలలో పోలీసులు దాడులు చేస్తున్నారని జేసీబీ, బుల్డోజర్లు పెట్టి గుడిసెలను ధ్వంసం చేస్తూ తగలబెడుతున్నారని విమర్శించారు.అయినా పేదలు మళ్ళీ గుడిసెలు వేసుకొని పాములు, తేళ్లతో జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన చెందారు. ప్రభుత్వాలు ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ఉద్యమాలు తీవ్రతరం అవుతాయని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఉన్నప్పటినుండి కనీస వేతనాలు సవరించలేదు అన్నారు. చట్ట ప్రకారం ప్రతి 5 ఏళ్లకు ఒకసారి కనీస వేతనాలను సవరించాలని పెరుగుతున్న ధరలు, అవసరాలను దృష్టిలో పెట్టుకొని పెంచాలన్నారు. తెలంగాణలో కోటి మంది కార్మికులకు కనీస వేతనాల చట్టం వర్తించడం లేదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఒక్క రంగంలో కూడా కనీస వేతనాలను సవరించలేదని ఆరోపించారు. ఆరు నెలల క్రితం ఐదు రంగాలలో సవరించినట్టు సవరించి యాజమాన్యం ఒప్పుకోలేదనే ఉద్దేశంతో వాటిని తొలగించారని విమర్శించారు. కనీస వేతనాలు సవరించక, కనీస వేతనాలు కూడా లేకుండా నిరుపేదలు ఎలా జీవితం ఎలా గడపాలని ప్రశ్నించారు. మోదీ సర్కార్ దేశంలో (ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్) క్షేత్రస్థాయిలో కార్మికులకు కనీస వేతనాలు జీవో విడుదల చేశారని ఇది సిగ్గుతో తలదించుకోవలసిన జీవో అని విమర్శించారు.కనీస వేతనాలను సవరించడానికి తెలంగాణ రాష్ట్రంలో 73 షెడ్యూలు లు ఉన్నాయని వాటిని కార్మికులకు వర్తింపచేయాలని దీంతో యాజమాన్యంతో కొట్లాడే హక్కును కార్మికులు పొందుతారని వారికి ఆయుధంగా ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు మూడోసారి అధికారంలోకి రావడానికి తహతహలాడుతున్నాయని ఆరోపించారు. గడిచిన 9 ఏండ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలుపరచలేదని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, ధరలు తగ్గించకపోక విపరీతంగా పెంచారని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోగా వ్యవసాయ రంగాన్ని సంక్షేమంలోకి నెట్టారని విమర్శించారు. రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రూపొందించారని ఆరోపించారు. మహిళా బిల్లును తెస్తామని చెప్పినా నేటికీ అమలుకు నోచుకోలేదు అన్నారు. ప్రజల మధ్య ఐక్యత లేకుండా మతవిద్వేషాలను పెంచి మభ్యపెట్టి మళ్లీ అధికారంలోకి రావాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. దేశ వ్యవస్థను మొత్తం తొమ్మిదేళ్లలో నాశనం చేశారని మండిపడ్డారు. ప్రజలు బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు సిద్ధంగా లేరని స్పష్టం చేశారు. మోడీ కార్పొరేట్ల తొత్తు మాత్రమే ప్రజల మనిషి కాదని అన్నారు. రాబోయే కాలంలో బిజెపికి వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు పోరాటాలను పునర్నించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ నాయకులు 100 సీట్లు వస్తాయని జోస్యం చెబుతున్నారని అయితే అంతకంటే ముందు 100 శాతం పనులు మొదటగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. చేయని పనులపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని ప్రశ్నించారు. పోడు భూములను సగం మందికి ఇచ్చారని గిరిజనేతరులకు పోడు భూములను ఇవ్వలేదని, అసంఘటిత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. గడచిన పదేళ్లలో పూర్తి చేయని పనులు పూర్తి చేస్తే మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు సిద్ధమవుతారన్నారు. లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ప్రజలను సమీకరించి ప్రభుత్వాలు, అధికారులపై ఒత్తిడి తెచ్చే విధంగా రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేశ్, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, సయ్యద్‌హాషం, చినపాక లక్ష్మీనారాయణ, ఎండి. సలీం తదితరులు పాల్గొన్నారు.

పోర్టిఫైడ్ రైస్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

- పోర్టిఫైడ్ రైస్ బలవర్ధక బియ్యం
- అదనపు కలెక్టర్ మోహన్‌రావు



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పోర్టిఫైడ్ రైస్ బలవర్ధక బియ్యమని వినియోగదారులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ మోహన్‌రావు రేషన్ డీలర్లను సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని రేషన్ డీలర్స్‌తో పోర్టీ రైస్‌పై సమావేశం నిర్వహించారు. పోర్టీ రైస్ బియ్యం చాలా బలవర్ధకమైనవని , దేశంలో ఆహార భద్రత సుస్థిరమవుతున్న దశలో ఇకపై ప్రజలలో పౌష్టికాహార లోపం ఉండకూడదన్న లక్ష్యంతో, పోషక విలువలు పెంచేందుకు కృత్రిమ విటమిన్లు, సప్లిమెంట్లు కలపడాన్నే ఫార్టిఫైడ్ అంటారని తెలిపారు. కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ వ్యవహారాల శాఖ ఇటీవల ఫోర్టిఫైడ్ రైస్ కెర్నెల్స్(ఎస్ఆర్కే) పై యూనిఫామ్ మార్గదర్శకాలు జారీచేసిందని పేర్కొన్నారు. గ్రేడ్ ఏ, కామన్ గ్రేడ్ బియ్యంలో 1 శాతం మేర ఈ ఎస్ఆర్కే కలపాలని నిర్దేశించిందని అన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ అలాగే ఇతర సంక్షేమ పథకాల ద్వారా కేంద్రం పంపిణీ చేసే బియ్యంలో వీటిని కలపాలని నిర్ణయించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమము లో భాగముగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల నుండి మన జిల్లాలో ప్రజలలో పోషక విలువలు పెంచేందుకు తద్వారా పోషకాహార లోపాన్ని ప్రజలలో నివారించడానికి ఫార్టిఫైడ్ రైస్ ను మన జిల్లాలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. బియ్యాన్ని పిండిగా మార్చి దానికి ఐరన్, జింక్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి-12 వంటి విటమిన్లు, పోషకాలను కలిపి అనంతరం ఆ పిండిని బియ్యం పోలికతో కెర్నెల్ మార్చుతారు. ప్రతి క్వింటాలు బియ్యానికి 1 కిలో ఫార్టిఫైడ్ రైస్ కెర్నెల్స్ ప్రత్యేక యంత్రాలు ద్వారా కలుపుతారన్నారు.ఈ బియ్యంలో సూక్ష్మ పోషకాలైన ఐరన్, ఫోలిక్ యాసిడ్ అలాగే విటమిన్ బి12 లు నిర్ధారిత మోతాదులో కలుపబడి ఉంటాయన్నారు.ఇవి మామూలు బియ్యం లాగానే వంట వండుకోని తినవచ్చని, ఫోర్టిఫైడ్ బియ్యంతో వండిన అన్నం.యొక్క రంగు, రుచి, వాసన పూర్తిగా మామూలు బియ్యం మాదిరిగానే ఉంటాయన్నారు.ఫోలిక్ యాసిడ్ శరీరంలో తగుమాత్రలో రక్తం తయారు కావడానికి సహాయపడుతుందని అన్నారు. గర్భావస్థ దశలో నరాల బలహీనత వలన పుట్టే బిడ్డలలో పుట్టుకతో వచ్చే రుగ్మతల నుంచి రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు.విటమిన్ బి -12 మెదడు , నాడీ వ్యవసను సక్రమంగా పని చేయించటంలో సహకరిస్తుందని, శరీరంలో రక్తం తయారు కావటానికి సహాయపడుతుందన్నారు.ఫోర్టిఫైడ్ బియ్యంను నిల్వ చేసేటప్పుడు అట్టి గదిలో నీరు గానీ, చెమ్మగాని ఉండకుండ చూడాలని లేనిచో మినరల్స్ తో కూడిన పోషకాలు బూజు పట్టే అవకాశము ఉందని తెలిపారు. బియ్యము బస్తాలు గదిలో గోడలకు తాకకుండా నిల్వచేయాలని అలాగే కార్డుదారులకు ఈ రైస్‌పై పెద్దఎత్తున వినియోగదారులకు అవగాహన కలించాలన్నారు. అనంతరం గోడపత్రికలు, కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి డీఎస్ఓ కిషోర్‌కుమార్, డీఎం రాంపతి, ఏఎస్ఓ పుల్లయ్య, డీటీ రాజశేఖర్, రేషన్ డీలర్స్ అధ్యక్షులు నాగరాజు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలి



- 10, 11న ఎంపీడీవో కార్యాలయల ముందు దీక్షలు
- 12న కలెక్టరేట్ ముందు మహాధర్నా
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పాఠశాలల్లో మారిన విద్యార్థుల మధ్యాహ్న భోజన మెనూకు నూతన రేట్లు పెంచాలని, పాత మెనుకు ఆరు నెలల బిల్లులు, పెండింగ్ వేత్తనాలు విడుదల చేయాలని కోరుతూ ఈనెల 10 నుండి 12వ తేదీ వరకు మూడు రోజులపాటు జరిగే టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజన మెనూలో మార్పులు తెచ్చి మధ్యాహ్న ఏజెన్సీలపై ఆర్థిక భారం మోపటాన్ని వ్యతిరేకిస్తూ గత ఆరు నెలల పాత బకాయి బిల్లులు చెల్లించాలని, 2022 సంవత్సరంలో పెంచిన గౌరవ వేతనాల (16 నెలల) 2000 రూపాయలు వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జూలై 10, 11, 12 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మూడు రోజులపాటు వంట బంద్ చేసి సమ్మెలో పాల్గొనాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న మెనూ 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఒక్కొక్క విద్యార్థికి 5.45 రూపాయలు, ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ఒక్కొక్క విద్యార్థికి 8.17 రూపాయల చొప్పున ఇస్తున్న మెనూ గిట్టుబాటు కావడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10, 11 తేదీలలో ఎంపీడీవో కార్యాలయాల వద్ద నిరసన దీక్షలు చేపట్టాలని 12వ తేదీన కలెక్టర్ ఆఫీస్ ముందు మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజులపాటు వంటలు బంద్ చేసి నిరసనలో పాల్గొంటున్నందున విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అర్థం చేసుకొని భోజన బాక్సులు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజనం కార్మికుల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే. కరీమున్నీసా, పోలే సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా నాయకులు ఆది మల్ల సుధీర్, భీమగాని గణేష్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు రాజ్యలక్ష్మి, పోలగాని యాదమ్మ, మేడి సైదులు, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, పానుగంటి లక్ష్మమ్మ, ప్రచార కార్యదర్శి కోలేటి ముత్తమ్మ, జిల్లా నాయకులు మారెపాక లక్ష్మమ్మ టేకుల వసంత, అనుముల అలివేలు, గోలి వసంత, పద్మ, శిరసావాడ ఉమాదేవి, చుక్క సైదమ్మ, మాదని సునీత, చిత్రం కలమ్మ, మాతంగి లక్ష్మమ్మ, చింత పుష్ప, రెడ్డిమల్ల అలివేలు, పెరుమాళ్ళ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే లక్ష్యం



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మనుస్మృతిని వ్యతిరేకించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే మన ముందున్న లక్ష్యమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. గురువారం బాబు జగ్జీవన్ రామ్ 37 వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎన్జీ కాలేజీ ముందున్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలంకరణ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ భారతదేశంలో పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడనీ అతను బాబూజీగా ప్రసిద్ధుడని ఆయన సేవలను కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరం నడుం బిగించాలన్నారు. నేడు దేశంలో మత ఉన్మాదపు చర్యలు పెరుగుతున్నాయని, మనస్మృతి ఆధునిక భారత రాజ్యాంగం అని కొందరంటున్నారని వారిని తుద ముట్టించే వరకు నిలబడదామని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రేమిడాల పరిశరాములు, జిల్లా సహాయ కార్యదర్శులు గాదె నరసింహ, బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధల తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-నాగారం

తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత బంగారు తెలంగాణగా మారుస్తానని చెప్పిన సీఎం కేసీఆర్ బాధల తెలంగాణగా మార్చారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం నాగారం మండల పరిధిలోని ఫీకొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గృహలక్ష్మి పథకం విధివిధానాలు ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నాయని, వెంటనే వాటిని సవరించాలని కోరారు. ప్రభుత్వ భూములు లక్షల ఎకరాల్లో ఉన్న వాటిని అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి లాభాలను గడిస్తున్నారు. వెంటనే ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలుగా తక్షణమే ప్రకటించాలని సూచించారు. లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పులుసు సత్యం, కడియం కుమార్, దేవరకొండ యాదగిరి, దేవరకొండ వెంకన్న, కండె బిక్షం తదితరులు పాల్గొన్నారు.

మండల వాసికి డీఎస్పీగా పదోన్నతి

- అభినందించిన సర్పంచ్,గ్రామస్తులు


డీఎస్పీని సన్మానిస్తున్న సర్పంచ్ మండలరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన బోడ జానయ్య కొంతకాలంగా మాదన్నపేట సీఐగా బాధ్యతలు నిర్వహిస్తూ డీఎస్పీగా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా ఆయన్ను గురువారం రామచంద్రపురం గ్రామ సర్పంచ్ మండలరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి సన్మానించారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ బొడ్డు మల్లయ్య, గ్రామపెద్దలు చింతలఅంజయ్య, ఉప్పుల యాదగిరిరెడ్డి,గుండగాని భిక్షం పాల్గొన్నారు.

కుంభంను కలిసిన జంగయ్యయాదవ్



నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని కాంగ్రెస్‌భువనగిరి మండలఅధ్యక్షులుగా ఎంపికైన ఎల్లాంల జంగయ్యయాదవ్ గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నియామకపత్రం అందజేశారు.కాగా ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు ఎన్నికైన జంగయ్యయాదవ్‌ను అనిల్‌కుమార్‌రెడ్డి పూలమాలవేసి శాలువాతో సన్మానించారు.పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అనిల్‌రెడ్డిని పూలమాలలేసి శాలువాతో సన్మానించారు.నూతనమండల అధ్యక్షులు జంగయ్యయాదవ్ మాట్లాడుతూ భువనగిరిఖిల్లాపై కాంగ్రెస్‌జెండా ఎగరవేసేందుకు కృషి చేస్తానని, అందర్ని కలుపుకొని పనిచేస్తానని తెలిపారు.తను ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కోట పెద్ద స్వామి, మండల సీనియర్ నాయకులు వల్లందాసు ఆదినారాయణ, ఎడ్ల శ్రీనివాస్, చిన్నం శ్రీనివాస్, మట్ట శంకర్ బాబు, బల్ల ఐలయ్య, బొల్లెపల్లి అశోక్, మైలారం వెంకటేష్, చుక్క స్వామి, విట్టల్ వెంకటేష్, ఒరుగంటి నాగయ్య గౌడ్, మట్ట బాలకిషన్ గౌడ్, శ్రీ రాములు పాల్గొన్నారు.

సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్‌కు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కోసం అభ్యర్థులు studycircle.cgg.gov.in/tsbcw నందు ఈనెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కే.విజయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్నా అభ్యర్థులకు ఈనెల 16న అర్హత పరీక్ష నిర్వహిస్తామని, ఇతర వివరాలకు టీఎస్ బీసీ స్టడీ సర్కిల్ నల్లగొండ లేదా 08682-220007 నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

15న బీసీల రాజకీయ ప్లీనరీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్రంలో మరో నాలుగు నెలల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీసీలు రాజకీయంగా అనుసరించవలసిన విధానంపై చర్చించి, భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రకటించడానికి జూలై 15వ తేదీన హైదరాబాదులోని ఎల్బీనగర్‌లోని కేబిఆర్ కన్వెన్షన్‌లో పదివేల మంది బీసీ ప్రతినిధులతో "బీసీల రాజకీయ ప్లీనరిని" నిర్వహిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. గురువారం మిర్యాలగూడలో నిర్వహించిన బీసీ కుల సంఘాల సమావేశంలో లింగంగౌడ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా ఈ ప్లీనరీలో బీసీలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు యాదవ్, జయమ్మ, రవి, ఊరిబండి శ్రీనివాస్, సుధాకర్, శంకర్, కిరణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో మైనారిటీ సంక్షేమశాఖ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా 39 మందికి మంజూరైన 50 లక్షల రూపాయల విలువ గల చెక్కులను, సీఎంఆర్‌ఎఫ్ కింద 49 మందికి సుమారు 23 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ కృషి చేస్తున్నారని చెప్పారు. సామాజికంగా కులవృత్తులను పెపొందించేందుకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. మైనార్టీలను ఆదుకునేందుకు కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు గెలిపిస్తే ఈ పథకాలు అమలవుతాయన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిలో ఎమ్మెల్యే

స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, బాబు జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతిని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహ రెడ్డి, జిల్లా మైనారిటీ అధికారి బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సాగర్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, బీఆర్‌ఎస్ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.షహనాజ్ బేగం, ఎండీ.షోయబ్, సాధినేని శ్రీనివాసరావు, ఆయిల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్స్ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ



ఓపెన్ జిమ్స్ సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని 10వార్డులో రూ.27.37లక్షలతో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. జిమ్‌లు దేహదారుఢ్యాని పెంపొందిస్తాయని తెలిపారు. దశలవారీగా పట్టణంలో అన్ని వార్డులలో ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఖిలాలో రూ.5కోట్లతో పార్కు త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ చైర్మెన్ రహత్ అలీ, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడ ఎన్వీటీ స్థానిక కౌన్సిలర్ ముడవత్ జయప్రకాష్ నారాయణ, పొన్నబోయిన సైదులు, మహమ్మద్ రైస్, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, కమిషనర్ వెంకటయ్య ఏఈ రాజు, వున్న శ్రీను, తౌఫిక్ ఖాద్రీ, చిత్రం ప్రదీప్, పల్లెపు అశోక్, ఇలియస్, నల్లగసుసత్యనారాయణ, చేరుపల్లి జయలక్ష్మి, వార్డు అధ్యక్షుడు గుద్దేటి సత్యం, జగన్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

అంగన్‌వాడీల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని 10వార్డులో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. చిన్నారులతో సరదాగ ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ వార్డులో అంగన్‌వాడి భవనం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ చైర్మెన్ రహత్ అలీ, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్వీటీ, స్థానిక కౌన్సిలర్ ముడవత్ జయప్రకాష్ నారాయణ, కౌన్సిలర్లు పొన్నబోయిన సైదులు, మహమ్మద్ రైస్, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

'మతిస్థిమితం తప్పి మాట్లాడుతున్న ఎమ్మెల్యే'

నవతెలంగాణ-మిర్యాలగూడ

వృద్ధాప్యంలో మతిస్థిమితం తప్పి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతున్నారని పీసీసీ సభ్యులు చిరుమరి కృష్ణయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక రాజీవ్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మొన్న వేములపల్లి మండలం మంగాపురం గ్రామంలో రోడ్డు శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లు తీసుకోవద్దని, రాష్ట్ర ప్రభుత్వం అందించే ఫలాలను వేటిని మీరు తీసుకోవద్దని మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. గతంలో వివిధ సభలలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం వేయించే రోడ్లమీద నడవద్దని, భగీరథ నీళ్లు తాగవద్దని, అదేవిధంగా బీసీల కులాలను అవమానపరుస్తూ చాకలి, మంగలి పనులు చేయవద్దని వారికి నోటికి వచ్చినట్లుగా మాట్లాతున్నారని చెప్పారు. వయసు మీద పడపడటంతో మతి స్థిమితం తప్పి మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచి స్వార్థం కొరకు పార్టీ మారిన భాస్కరరావు రాహుల్ గాంధీ విమర్శించడం విడ్డూరంగా ఉందని తెలిపారు. రాబోయే ఎలక్షన్లలో భాస్కర్‌రావుకు తప్పకుండా ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడపైన అర్జున్, జిల్లా నాయకులు చిలుకూరు బాలు, రావు ఎల్లారెడ్డి, వేములపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ క్రుప్పయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, పుట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని నిరసన

నవతెలంగాణ-నాంపల్లి

పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ.. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా గురువారం టాప్రా ఆధ్వర్యంలో నాంపల్లి ఎస్‌టీఓ ఆఫీస్ ఎదుట పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఉప కోశాధికారికి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా టాప్రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీన పెన్షనర్లకు పెన్షన్ చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల పెండింగ్లో ఉన్న రెండు డీఏలను వెంటనే విడుదల చేయాలని, తదితర సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి టాప్రా కన్వీనర్ రబియాబేగం, జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, నల్లగొండ డివిజన్ గౌరవ అధ్యక్షులు గుండాల బిక్షమయ్య, జిల్లా నాయకులు ఎ.కృష్ణారావు, నాంపల్లి టీఎస్ యూటీఎఫ్ మండలశాఖ తరపున సంఘీభావం ప్రకటించి నిరసన ప్రద్యనలో పాల్గొన్నవారిలో మండలశాఖ అధ్యక్షులు సిలివేరు నారాయణ, ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య, ఎండీ.సాదిక్ పాల్గొన్నారు.

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా టాప్రా ఆధ్వర్యంలో గురువారం దేవరకొండ ఉపకోశాధికారి కార్యాలయం ఎదుట పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఉప కోశాధికారి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా టాప్రా జిల్లాఅధ్యక్షులు నూకలజగదీష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ టాప్రా కన్వీనర్ ఆర్.పండరి, జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, నల్లగొండ డివిజన్ గౌరవ అధ్యక్షులు గుండాల బిక్షమయ్య, జిల్లా నాయకులు ఏ.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా గురువారం టాప్రా ఆధ్వర్యంలో ఎస్‌టీఓ ఆఫీస్ చండూర్ ఎదుట పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఉప కోశాధికారి పాండుకి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా టాప్రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చండూరు టాప్రా కన్వీనర్ కట్ల జగన్నాథం, జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, నల్లగొండ డివిజన్ గౌరవ అధ్యక్షులు గుండాల బిక్షమయ్య, జిల్లా నాయకులు ఎ.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- వ్యకాస మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ



కేతెపల్లి

నవతెలంగాణ-కేతెపల్లి

ఏండ్ల తరబడి వెట్టిచాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కేతపల్లి మండలం కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నాలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో గ్రామాలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడడంలో గ్రామంలో పట్టి ఉన్న మలినాన్ని శుభ్రం చేస్తూ ప్రజల్ని రక్షించడంలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు సరియైన వేతనాలు లేక అర్థ ఆకలితో అలమటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జీపీ కార్మికులకు ప్రమోషన్లు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని, కారోబార్లకు గ్రామపంచాయతీలో పనిచేసే బిల్ కలెక్టర్ లకు పదోన్నతి కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య, సంఘ నాయకులు జేఏసీ మండల అధ్యక్షులు ఏ.కోటయ్య, ప్రధాన కార్యదర్శి జీ.ఆశీర్వాదం, కోశాధికారి ఎం.సైదులు, లింగయ్య, వెంకటయ్య, రాములు, శీను, మల్లేశం, లింగమ్మ, పద్మ పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి

సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలను ఉధృతం చేస్తాం

జేఏసీ జిల్లా చైర్మెన్ చినపాక లక్ష్మీనారాయణ

నల్లగొండకలెక్టరేట్ : జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని జీపీ కార్మికుల జేఏసీ జిల్లా చైర్మెన్ చినపాక లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ ఎంపీడీవో ఆఫీస్ ముందు పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెను జేఏసీ చైర్మెన్ చినపాక లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్లక్ష్య మొండి వైఖరిని వీడి జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. పరిష్కరించకపోతే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మికుల సమస్యల పైన ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీ కార్మికులు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా రాష్ట్ర జేఏసీ నాయకత్వంతో చర్చలు జరిపి పరిష్కరించాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక వినోద్‌కుమార్, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కాశీ మల్ల రాములు, పోలే సత్యనారాయణ, జేఏసీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఇరిగి ఎల్లేష్, పగిళ్ల ముత్తయ్య, వంగూరి శ్రీకాంత్, పెరిక రాంబాబు, యాదగిరి, చింతకింది భద్రయ్య, నరేష్, పోలే సుధాకర్, రేణుక, కళావతి, వాణి, చింత నాగయ్య, గోవర్ధనాచారి తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండకలెక్టరేట్

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్రంలో ఆయా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి వారికి వేతనాలను పెంచాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎండి రహీం, గ్రామపంచాయతీ కార్మికులు యజ్ఞ నారాయణ, ప్రవీణ్ కుమార్, లక్ష్మణ్ ,సతీష్ ,అలివేలు ,పూలమ్మ ,భాగ్యమ్మ, కుంభం ముత్యాలు ,బక్కయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి

గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలను పెంచాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న

నార్కట్‌పల్లి : గ్రామపంచాయతీ సిబ్బందిని రెగ్యులర్ చేసి జీవో 60 ప్రకారం వేతనాలను పెంచాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె గురువారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామా పంచాయతీ సిబ్బంది నివేదిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్మిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : గ్రామ పంచాయతీ వర్కర్స్ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం నాంపల్లి మండల కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ మండల నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, వెంకటయ్య రవితేజ పార్వతమ్మ, సులోచన, ఎల్లయ్య, నిరంజన్, లక్ష్మయ్య, రవి, గణేష్, ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూర

తిరుమలగిరిసాగర్ : జీవో నెంబర్ 51ని సవరించాలని జీపీ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే.అలిపాషా, ఉపాధ్యక్షుడు నెమలి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండలంలోని 34 గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కారించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనుముల వెంకటేశ్వర్లు, ముత్తయ్య, మైబమ్మ, మంగమ్మ శాగం మంగమ్మ, ఆలేటి మంగమ్మ, శశికళ, వెంకటయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు పోలేపల్లి రాములు, పెరుమాండ్ల మంజుల, ఊరు పక్క వెంకటయ్య,ఒంపు ముత్తమ్మ,అయిత పాక పద్మ, రమణమ్మ,భారతమ్మ, గ్యార యాదగిరి, ఆవుల ముత్తయ్య, సిల్వర్ మహేష్, ఎడ్ల నరసింహ, నక్క నరసింహ, తదితరులు, పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మండల వ్యాప్తంగా కార్మికులు నిరవధిక సమ్మె బాట పట్టారు. గ్రామపంచాయతీ కార్మికులు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సమ్మె శిబిరానికి ర్యాలీగా వచ్చి నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు పూరే ప్రభాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూర్య, ప్రభాకర్, మంగారెడ్డి, వెంకటయ్య బిక్షం, పెద్దలు, శంకర్, రాజారం తదితరులు పాల్గొన్నారు.

వ్యకాస కేంద్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

- 18,19,20 తేదీలలో సమావేశాలు
- రాష్ట్ర కార్యదర్శి వెంకట రాములు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ఈనెల 18 19 20 తేదీలలో సాగర్‌లో నిర్వహించే వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి వెంకట్ రాములు పిలుపునిచ్చారు. బుధవారం నాగార్జునసాగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ఉపాధి హామీ పనులను ఎత్తివేయాలని బీజేపీ ప్రభుత్వం చూస్తుందని, ఉపాధిహామీ చట్ట రక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుట్టడానికి నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో అఖిలభారత కమిటీ సమావేశాలను ఈనెల 18, 19, 20 తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ చట్టరక్షణ కోసం వ్యవసాయ కార్మికుల హక్కులకై కూలి భూమి వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సాగర్‌లో నిర్వహించే కేంద్ర కమిటీ సమావేశాల్లో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల సందర్భంగా మిర్యాలగూడెం నియోజకవర్గ కేంద్రంలో గ్రామీణ ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నామని, దీనికి అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ రాఘవన్, బీ. వెంకట్ రాజ్యసభ సభ్యులు శివ దాసన్, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి. నాగయ్య, ఆర్.వెంకటరాములు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉపాధి హామీ కార్మికులకు పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆహార భద్రత చట్టాన్ని నీరుగార్చిందని, సబ్సిడీ బియ్యాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని ఉంటున్న పేదలందరికీ ఇండ్ల జాగపట్టా ఇచ్చి ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీ.పద్మ, రాష్ట్ర కార్యదర్శి కందుకూరి జగన్, మహిళా కూలీల నల్లగొండ జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, రాష్ట్ర కమిటీ సభ్యులు రవినాయక్, కేవీపీఎస్ జిల్లా నాయకులు చిరు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు సారమ్మ శివ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సీఎంఆర్ సకాలంలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) పెండింగ్ సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో సీఎంఆర్ డెలివరీ ప్రక్రియపై మిల్లర్లు, ఎఫ్సీఐ అధికారులు, పౌర సరఫరాలశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో సీఎంఆర్ పెండింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. 2022-23 యాసంగి, వానా కాలం సీజన్ కింద 11 లక్షల 12 వేల 75 మెట్రిక్ టన్నుల వడ్లను జిల్లాలోని 143 రైస్ మిల్లులకు ఇచ్చినట్టు తెలిపారు. 5 లక్షల 65 వేల 973 మెట్రిక్ టన్నుల లేవీ బియ్యం మిల్లర్ల నుండి ఎఫ్సీఐకి రావాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు ఒక లక్ష 86 వేల 35 మెట్రిక్ టన్నుల లేవీ బియ్యం వచ్చిందని చెప్పారు. జిల్లాలో ప్రతిరోజు 4,500ల మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాలన్నారు. ఇందు కోసం అన్ని మిల్లుల యాజమాన్యాలు చొరవ తీసుకొని వేగవంతం చేయాలని కోరారు. అవసరమైతే కొత్త గోడౌన్లు గుర్తించాలని, లేదా కొత్తవి ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లింగ్ కెపాసిటీ ఉన్నా ఎందుకు మిల్లింగ్ చేయడం లేదని మండలాల వారిగా రైస్ మిల్లర్లను అడిగి తెలుసుకున్నారు. మిల్లింగ్ వేగవంతం చేయడానికి హమాలీ వర్కర్ల కొరత లేకుండా చూడాలని అదనపు కలెక్టర్‌ను కోరారు. అవసరమైతే డెలివరీ టైమ్‌ను పెంచాలన్నారు. పౌర సరఫరాల అధికారులు క్షేత్రస్థాయిలో మిల్లులలో నిలువ ఉన్న దాన్యంను పరిశీలించి నివేదికల సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా మిల్లర్లు అందరూ సీఎంఆర్ డెలివరీ చేయాలన్నారు. సీఎంఆర్ డెలివరీ చేయని మిల్లులపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరరావు, ఎఫ్సీఐ డీఎం వరుణ్ సూద్, మిల్లర్ల సంఘం నల్లగొండ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, మిర్యాలగూడ అధ్యక్షులు గౌరీ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సీటు ఇవ్వని అధికారిని సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఎస్సీ విద్యార్థులకు హాస్టల్ సీటు ఇవ్వని ఏఎస్‌డబ్ల్యూఓను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ డిమాండ్ చేశారు. ఎస్సీ విద్యార్థులకు హాస్టల్ సీటు ఇవ్వని అధికారిని సస్పెండ్ చేయాలని కోరుతూ గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జేసికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని డైట్ ప్రభుత్వ పాఠశాలకు ఎదురుగా ఉన్న ఎస్సీ-ఏ, ఎస్సీ-ఏ1 హాస్టల్‌లో పేద మధ్యతరగతి, తల్లిదండ్రులు లేని 30 మంది విద్యార్థులు చదువుకోవడం కోసం హాస్టల్‌లో అడ్మిషన్లు అవకాశం కల్పించాలని ఏఎస్‌డబ్ల్యూఓను ప్రాధేయపడితే సంబంధిత ఏఎస్‌డబ్ల్యూఓ కనికరం లేకుండా 52 మంది ఎస్సీ విద్యార్థులను చదువుకు దూరం చేశారన్నారు. చదువుకుంటున్న ప్రతి ఎస్సీ విద్యార్థికి సీటు కేటాయించాలని ఉన్నప్పటికీ వారికి సీటు కేటాయించకుండా చదువుకు దూరం చేశారని తెలిపారు. ఒకే భవనంలో రెండు హాస్టల్ లను నడుపుతున్నారని, 65,381 రూపాయలు అద్దె కడుతూ ఉన్న భవనంలో విద్యార్థులకు వసతి లేదని చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎస్సీ విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్న అధికారిని సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సైదానాయక్, కోరె రమేష్, రవిందర్, జగన్ నాయక్, సంపత్, శివ, అఖిల్, సాయి, రవి, నవదీప్, దీనేష్, నరేష్, అరవింద్, గోపిచంద్, అనిల్, బన్ని, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్టు అందజేత

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రానికి చెందిన క్రీడాకారులకు గురువారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్ క్రికెట్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలవలన మానసిక ఆనందం, శారీరక దృఢత్వం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడ్డి లింగయ్య, ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు, బీఆర్‌ఎస్ యువజన నాయకులు నడ్డి సత్యం, డైమాండ్ బ్రదర్స్, రమేష్, ఉదయ్, రవీందర్‌రెడ్డి, వెంకీ, అనిల్, సుబ్బారెడ్డి, అంజిరెడ్డి, కోటి, గోపి, బాను ప్రకాష్, గణేష్‌రెడ్డి, మహేష్, సందీప్, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికల్పనకు ఏకే ఫౌండేషన్

నవతెలంగాణ-పెద్దవూర

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఏకే పౌండేషన్ ఎల్లప్పుడు పనిచేస్తుందని, అందులో భాగంగా ఐటీఐ, డిప్లమా, బిటెక్ పూర్తి చేసిన యువతకు హైదరాబాద్‌లోని ప్రీమియర్ ఎనర్జీస్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలో (టెక్నీకల్ ట్రైనీ టిటి)లుగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఏకే పౌండేషన్ చైర్మెన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కట్టేబోయిన అనిల్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల12 వరకు హైదరాబాద్‌లోని తుక్కుగూడ, స్లాబ్ సిటీ, మహేశ్వరం, శంషాబాద్‌లో ఇంటర్వ్యూలు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటలకు వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సెలక్ట్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ నిర్వహిణలో ఉచిత భోజన వసతి, ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ కల్పించనున్నట్టు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9666229061 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగపు అధిపతిగా మారం వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగపు అధిపతిగా ఉన్న డాక్టర్ మిరియాల రమేష్ పదవీకాలం పూర్తయినందున డాక్టర్ వెంకట రమణారెడ్డిని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మారం వెంకట రమణారెడ్డిని ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తూ నాణ్యమైన మానవ వనరులను దేశానికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఓఎస్‌డీ ఆచార్య అల్వాల రవి, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆకుల రవి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిర్యాల రమేష్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.అరుణప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహాధ్యాపకులు వెంకట రమణారెడ్డికి అభినందనలు తెలియజేశారు.

లయన్స్ క్లబ్ నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



లయన్స్ క్లబ్ నల్లగొండ ఆదర్శ 2023 - 24 సంవత్సరానికి నూతన అధ్యక్ష, కార్యదర్శులను ధర్వేశిపురంలోని ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లయన్ డోలే నర్సాజి, కార్యదర్శిగా లయన్ కర్నాటి విష్ణు, కోశాధికారిగా లయన్ పెండ్యాల రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 320 ఈ మల్టిపుల్ చైర్ పర్సన్ లయన్ తీగల మోహన్‌రావు, మాజీ మల్టిపుల్ సెక్రెటరీ నేతి రఘుపతి లు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

పర్యవేక్షణా లోపంతోనే నకిలీ విత్తనాల విక్రయం
నవతెలంగాణ-హుజూర్‌నగర్

వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ లోపం వల్లనే మార్కెట్లో నకిలీ విత్తనాల విక్రయం జరుగుతుందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, రాష్ట్ర కౌలుదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ అన్నారు. గురువారం నకిలీ విత్తనాలను అరికట్టేలా సంబంధిత అధికారులు యుద్ధప్రాధికతన చర్యలు చేపట్టాలని ఆర్డీవో కార్యాలయంలో సూపరిండెంట్ ప్రకాష్‌కు మెమోరండం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్కెట్లో నకిలీ విత్తన విక్రయదారులు రైతుల అమాయకత్వాన్ని నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకుని రంగురంగుల సంచుల్లో నకిలీ విత్తనగరం నింపి విక్రయిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, పొనుగుపాటి వాసుదేవరావు, బండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట

శుక్రవారం 07 జులై 2023

పెంపుడు కుక్కలకు ఉచిత టీకాలు
నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రపంచ పశు సంక్రమిక వ్యాధుల దినోత్సవం సందర్భంగా గురువారం హుజూర్‌నగర్ పశువుల వైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా 72 పెంపుడు కుక్కలకు టీకాలు వేసినట్టు పశు వైద్య చాలా సహాయ సంచాలకులు డాక్టర్ రూప కుమార్ తెలిపారు. పెంపుడు కుక్కలకు వ్యాధి నివారణ టీకాలు వేయడం వల్ల జబ్బులకు దూరంగా ఉంచవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్ గాయత్రి భాస్కర్, పశు వైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, పెంపుడు కుక్కల యజమానులు పాల్గొన్నారు.



కార్మికులపై పెరుగుతున్న పనిభారాలు తగ్గించాలి
- వేధింపులను ఆపాలి
- మెరుపు సమ్మె చేస్తాం

నవతెలంగాణ-సూర్యాపేట

కార్మికులపై రోజురోజుకు పెరుగుతున్న పనిభారాలను తగ్గించాలని, వేధింపులు ఆపాలని ఆర్టీసీ డిపో జాయింట్ యాక్షన్ కమిటీ, వెల్ఫేర్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.యాజమాన్యం ఏకపక్ష కార్మిక వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ గురువారం స్థానిక డిపో గేట్ ముందు కార్మికులు నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు.గత కొన్నిరోజులుగా యాజమాన్యం జనగాం, ఖమ్మం తదితర డ్యూటీలను వరుసగా రెండు రోజులు రెండు డ్యూటీలు అంటే రోజుకు 14 గంటలు డ్యూటీలు చేస్తే 3వ రోజు సెలవు (స్పెషల్ ఆఫ్) ఇస్తామని డ్యూటీ చార్ట్ వేసినదని పేర్కొన్నారు.ఇది అత్యంత దుర్మార్గమైన ఆలోచన అని, ఈ ప్రతిపాదన వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.కాగా కార్మికుల సంతకాలతో కూడిన వినతిపత్రం డిపో మేనేజర్‌కు అందజేశామన్నారు.ఈ నేపథ్యంలో అందరికి ఆమోదయోగ్యంగా ఉంటే వేస్తామని హామీ ఇచ్చిన డిపో అధికారులు నెల రోజుల తర్వాత గుట్టు చప్పుడు కాకుండా అకస్మాత్తుగా 07/07/2023 నుండి జనగాం రూట్‌లో అమలు చేస్తామనడం కార్మికులను నమ్మించి గొంతుకోయడమేనన్నారు.వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కనీస అవసరాలకు సెలవు ఇవ్వకుండా వేధించడం తగదన్నారు.నెలలో మూడు సెలవులు కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.డిపో ఖర్చులను తగ్గించుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయని కార్మికులను కష్టాల్లోకి నెట్టి మానసిక, శారీరక ఇబ్బందులకు గురిచేసి యాజమాన్యం ఆనందపడడం ఎంత వరకు శ్రేయస్కరం కాదన్నారు.చనిపోయిన బంధువుల ఫోటోలు పెడితే తప్ప సెలవు ఇచ్చే పరిస్థితి లేదన్నారు.నల్గొండ డీలక్స్ సర్వీస్‌లను స్పెషల్ ఆఫ్ సర్వీస్‌లుగా నడపాలన్నారు.యాజమాన్యం ఈ ప్రతిపాదనను విరమించుకోకపోతే నేటి నుండి మెరుపు సమ్మెలోకి వెళ్తున్నామని ప్రకటించారు. ఈ ధర్నాలో జేఏసీ నాయకులు సుంకరి శ్రీనివాస్, అంజయ్య, బత్తుల సుధాకర్,పీఎంరావు,సేవ్య, వెల్ఫేర్ సభ్యులు భానునాయక్, శ్రీనివాస్‌రెడ్డి,ఎర్ర వెంకన్న, తుల్లా రాములు,యాకస్వామి, డీఎస్.రావు, నరేష్, ఎల్లయ్య,పరుశరాములు,గజ్జి.శ్రీను,దామోదర్, సురేష్,అద్దె బస్సు డ్రైవర్లు శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, మహిళా కార్మికులు ఎల్లమ్మ, యాకమ్మ, సైదమ్మ,మల్లికా, మంజుల, స్వరూప,శ్రీదేవి, కరుణ,భేగం,మంగమ్మ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

వినోద్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేత
నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని గుర్రంబోడు తండాకు చెందిన మూడవత్ వినోద్ ఇటీవల ట్రాక్టర్ నడుపుతూ బోల్తా పడి మరణించారు. విషయం తెలిసినఓజో ఫౌండేషన్ రఘు బాధిత కుటుంబానికి తనఫౌండేషన్ ద్వారా బుధవారం నియోజకవర్గ ఇన్‌చార్జి కుక్కల వెంకన్న ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 5000 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో సొదానోత్ రవినాయక్, నాగు నాయక్, సాయిబాబా, బాబు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మనఊరు-మనబడి కింద చేపట్టిన పనులు పూర్తి చేయాలి
నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మన ఊరు మనబడి కింద చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పాటిల్ హేమంత కేశవ్ తెలిపారు.గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎంఈఓలు, ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మన ఊరు- మన ఊరు మనబడి కింద జిల్లాలో చేపట్టిన 329 స్కూళ్లకు గాను 325 పాఠశాలకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ రాగా వీటిలో చింతలపాలెం మండలంలో-1, చివ్వెంలా-1, నాగారం -2,పెంపహాడ్-1 సూర్యాపేట-6, తిరుమలగిరి-1 మొత్తం 12 స్కూల్సులో వివిధ కారణాలవల్ల పనులు మొదలు కాలేదన్నారు. 22 స్కూళ్లను ప్రారంభోత్సవం చేసుకున్నామని ,20 పాఠశాలలు ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. జులై చివరికల్లా పూర్తికానున్న పాఠశాల వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ మాట్లాడుతూ జూలై చివరి నాటికల 53 పాఠశాలలు పనులు పూర్తి చేస్తామని తెలుపగా ,అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ నెల చివరికెల్లా జిల్లాలోని అన్ని మన ఊరు-మనబడి క్రింద చేపట్టిన అన్ని పాఠశాల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



మన ఊరు- మనబడితో నాణ్యమైన విద్య
నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ మన ఊరు మనబడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీలో గురువారం 9.2 లక్షల రూపాయలతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనం, తరగతి గదిని, కిచెన్ గదిని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లా డారు. పేద,మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను చేరువ చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు.పాఠశాలల అభివృద్ధి విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎస్‌ఏ.రజాక్, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, నాగారం మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్లట్లపల్లి ఉప్పలయ్య, ఎంపీపీ స్నేహలత, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, పీఏసీఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్య, కౌన్సిలర్లు పత్తేపురం సరిత నాగార్జున, సంకేపల్లి జ్యోతి నరోత్తంరెడ్డి, గిలకత్తుల ప్రియలత రాము గౌడ్,చాగంటి అనసూయ,రాములు, కుదురుపాక శ్రీలతరాములు, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంఈఓ శాంతయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,నాయకులు కల్లట్లపల్లి శోభన్, మహేశ్వరం సందీప్‌నేత, కందుకూరిబాబు, నాని, త్రిశూల్ పాల్గొన్నారు.



మహేందర్‌రెడ్డికి ఘనసన్మానం
నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం గుండ్లగూడెం పాలకేంద్రం చైర్మెన్‌గా మైదం రంగయ్య ఎన్నిక కావడంతో గురువారం డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని పాల సంఘం ఆధ్వర్యంలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలుశాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నూతన డైరెక్టర్లువెంకటరెడ్డి, మేకల బాలరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ సుందరయ్య, మైదం రాములు, నూకలనర్సింహారెడ్డి, చిన్నం సోమయ్య, పంతుల నర్సయ్య, ఈసారపు భిక్షపతి, జూకంటిపోల్, మడుపు రఘుపతి, వెంకటేష్, హనుమయ్య, రాజునాయక్, రాఘవేందర్,రాజు, సాయి,విజయ్, నరేష్ పాల్గొన్నారు.



ఎరగాని అచ్చమ్మ ఆశయ సాధన కోసం కృషి చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

ఎరగాని అచ్చమ్మ సమాజానికి చేసిన సేవలు మరువలేనివని, ఆమె ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి కోరారు.గురువారం మండలపరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో జరిగిన ఎరగని అచ్చమ్మ సంతాపసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో జరిగిన అనేక భూమి, కూలి పోరాటాలలో ఎరగాని అచ్చమ్మ చురుకుగా పాల్గొన్నారన్నారు.వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం జరిగిన అనేక ఉద్యమాలలో కూలీలను ఏకం చేసి కూలి రేట్ల హక్కుల కోసం పని



చేశారని గుర్తు చేశారు.నాటి అమరవీరులు చేసిన త్యాగాలను నేటి యువత పుణికి పుచ్చుకొని ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లిసైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లపల్లి నర్సింహారావు,పులుసు సత్యం, వేల్పుల వెంకన్న, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) నాయకులు ఎండి జహీరుద్దీన్, బండారు నాగయ్య, బెల్లంకొండమాణిక్యం,ఎరగాని లింగయ్య, ఎరగాని అచ్చమ్మ, కుమారులు ఎరగాని వెంకన్న, ఎరగాని అంజయ్య, ఎరగాని లింగయ్య, పార్టీ సీనియర్ నాయకులు ఎరగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీల ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మెను గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో పారిశుధ్య కార్మికులుగా పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల మల్టీపరపస్ విధానం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.సర్పంకుల ఇష్టారాజ్యంతో వేతనాలు ఇస్తూ రోజుకూ 14 గంటలు పని చేయించుకుంటున్నారని, దీని వల్ల కార్మికులు ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు.సమాన పనికి సమానవేతనంతో పాటు అర్హులైన వారందర్ని పర్మినెంట్ చేయాలని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ కార్మికులను అదనపు కార్యదర్శులుగా నియమించాలని,ప్రమాదం లో చనిపోయిన వారికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమ్మె వల్ల జరుగుతున్న అసౌకర్యాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.ఈ సమ్మెలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం



మోతెలో..

రాంబాబు, గ్రామ పంచాయతీ సంఘం అధ్యక్షుడు సైదులు, వెంకన్న విజయ్‌రెడ్డి, పద్మ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : తమసమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గురువారం సమ్మెనిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు కాంపాటి సాగర్, ఉపాధ్యక్షులు రాంబాబు, ప్రధాన కార్యదర్శి బానోతు కృష్ణ, కార్యదర్శి పిడమర్తి జాని, తదితరులు పాల్గొన్నారు.

మోతె: గ్రామపంచాయతీ కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర కోరారు.జీపీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు అయితబోయిన పరుశరాములు, జలగం తిరుపతయ్య,కిశోర్,ఉపేందర్, గోపి, లక్ష్మీనారాయణ, కార్మికులు వెంకన్న పాల్గొన్నారు.

తిరుమలగిరి:గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేశారు.తిరుమలగిరి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది



సూర్యాపేటలో..

తహసీల్దార్ కార్యాలయం సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీ కార్మికులకు ప్రభుత్వం తక్కు వేతనం ఇస్తూ వెట్టి చేయించుకుంటుందని విమర్శించారు.చచ్చిపోయిన పందులను, కుళ్ళిపోయిన కుక్కలతో దుర్వాసన వెదజల్లుతుంటే వారి ప్రాణాల సైతం లెక్కచేయకుండా బజార్లను శుభ్రంగా చేసి ఊరంతా ఊర్చి ప్రజలను కాపాడుతుంటే వారికి ప్రభుత్వం సరైన వేతనం ఇవ్వడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో దూపటి బక్కయ్య, శ్యామల నాగయ్య, ఏపూరి మహేశ్, జనగాం శోభ, కొమ్ము లక్ష్మీ, కొమ్ముసైదమ్మ, రాజు, శాంతి ప్రభు, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్:గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని జీపీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం తాత్సారం చేయకుండా మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మున్సిపల్ కార్మికులాగా గ్రామపంచాయతీ కార్మికులకు 19500 జీతం ఇయ్యాలన్నారు. బిల్ కలెక్టర్‌గా ఎన్ఎంఆర్లుగా, అటెండర్లుగా, వాచ్మెన్‌గా, డ్రైవర్లుగా, కారోబార్లుగా, పాత పద్ధతి ద్వారానే అమలు చేయాలని కోరారు. రోజుకు 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆఖరి అస్త్రంగా కార్మికుల సమ్మెకు దిగాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తయ్య, లింగయ్య, ఉష, రామారావు, కరీం, కుమారి, సంధ్య, సైదులు, బాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మండల గ్రామపంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాస్ మాట్లాడారు. ఈ సమ్మెలో సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నరసయ్య, వెంకన్న, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి : గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమపంగు రాధాకృష్ణ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం ముందు పంచాయతీ కార్మిక సిబ్బంది రాష్ట్రవ్యాప్త సమ్మె నిర్వహించి మాట్లాడారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గుండు సురేష్ ,డేగ అనుమంతు,మట్టపల్లి వీరబాబు, ప్రసాద్, రాములు, చంద్రరావు ,ఉపేందర్, నరసయ్య ,వెంకటేశ్వర్లు, ఎర్రయ్య, తమలపాకుల విజయ్, నాగరాజు, సతీషు, ఇరుగు సత్యనారాయణ, సోమపొంగు రామకృష్ణ, నెమ్మది ఉపేందర్, హనుమంతు, భాస్కర్, వెంకటేశ్వర్లు, పద్మ, శ్రావణ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మునగాల : పంచాయితీ కార్మికుల ను పర్మినెంట్ చేయాలని కోరుతూ గురువారం మండ ల కేంద్రంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి ర్యాలీ నిర్వహించి కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, మండల అధ్యక్షులు వాసి మేకల వెంక టేశ్వర్లు, మండల నాయకులు ఎం. వెంకన్న, పి. నరసయ్య, డి రవి, బి. పర్శు రాములు, టి.ముత్తయ్య, డి.సైదులు, ఎన్.గోపిరెడ్డి, రాజ్ కుమార్, మల్సూర్, ఎం.రాజేష్, ఆర్.వెంకన్న, డి.రాజు, కె. సీతారాములు, నాగేంద్ర, పార్వతి, రేణిక, ఉదయమ్మ మరియమ్మ, రాములమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్‌టౌన్ :గ్రామపంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన చేపట్టిన కార్మికులకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాల పెంపు, మల్టీ పరపస్ వర్కర్ విధానం రద్దుతో పాటు కారోబార్, బిల్ కలెక్టర్లుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మునగాలలో..

మళ్లీ మొదలైన కూల్చివేత పనులు
- ప్రయివేట్ ఆస్తులు కూల్చడంతో నష్టపోయామంటున్న యజమానులు
- విద్యుత్ నిలుపుదలతో ప్రజలకు తప్పని ఇబ్బందులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

సూర్యాపేట జిల్లా నేరేడు చర్ల పట్టణంలోని జాన్‌పహాడ్ రోడ్డులో రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న నిర్మాణాల ను గురువారం పోలీస్ మున్సిపల్ సిబ్బందితో కలిసి తొలగించారు.జాన్‌పహాడ్ రోడ్డు సెంట్రల్ డివైడర్స్ సెంట్రల్ లైటింగ్ రెండు పక్కల డ్రయినేజీ నిర్మాణం చేయడానికి 66 ఫీట్ల వెడల్పు చేయుటకు కొద్దిరోజుల కింద మున్సిపల్ పాలకవర్గం నిర్ణయించింది.కొంతమంది వ్యాపారులు షాపుల యజమానులు సెంటర్ మార్కింగ్ నుండి 33 ఫీట్లు బార్డర్ ఖాయం చేసుకొని నిర్మాణాలు చేపట్టారు.మున్సిపాలిటీ వారు పెట్టిన కొలతలు ప్రకారమే తొలగించుకున్నప్పటికీ పోర్టికో బయటికి వచ్చిందనే నెపంతో నూతనంగా కట్టుకున్న పోర్టుకోలు సైతం మళ్ళీ జేసీబీలతో కొట్టడంతో ప్రజల్లో అలజడి నెలకొన్నది.గురువారం తెల్లవారుజాము నుండి సుమారు 50 మంది పోలీసులు మున్సిపల్ సిబ్బంది విద్యుత్ సిబ్బంది నాలుగు జేసీబీలతో రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న షాపులను మళ్ళీ మార్కింగ్ పెట్టి తొలగించారు.మా సొంత ఆస్తులు రోడ్డు విస్తరణ కోసం కూల్చడం ఏంటని భవన యజమానులు ప్రశ్నించారు.ఒకవేళ



ప్రభుత్వానికి అవసరమైతే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా తెల్లవారుజామున 6 గంటలకే విద్యుత్ నిలుపుదల చేయడం సాయంత్రం వరకు విద్యుత్ ఇవ్వకపోవడంతో ముఖ్యంగా నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.పట్టణంలోసరిగ్గా సంవత్సరం క్రితం జాతీయ రహదారి విస్తరణ పనుల పేరున హుజూర్నగర్ రోడ్డు నుండి మిర్యాలగూడ రోడ్డు వరకు తెల్లవారుజామున సుమారు వందలమంది పోలీసు అధికారులు, రెవెన్యూ సిబ్బంది కలిసి 100 ఫీట్ల వరకు అడ్డుగా వున్న నిర్మాణాలు తొలగించారు. సుమారు ఆరు నెలల సమయంతో పనులు పూర్తి పూర్తయ్యాయి.డివైడర్ ఏర్పాటు చేయడంతో వ్యాపారాలు తగ్గాయని వ్యాపారస్తులు చెబుతున్నారు.

పట్టణ అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి
నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పట్టణ అభివృద్ధిలో భాగంగా పట్టణ ప్రగతి పనులనుసకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పాటిల్ హేమంత కేశవ్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోనని సమావేశ మందిరం నందు సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తిరుమలగిరి, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పారిశుధ్యం పై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు.వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి శుభ్రతకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా రానున్న వర్షాకాలం దృష్ట్య సీజనల్ వ్యాధులు అరికట్టుటకు పరిసరాల పరిశుభ్రత, చెత్త సేకరణ సజావుగా జరగాలన్నారు.తెలంగాణకు హరితహారం లో భాగంగా 10 లక్షల మొక్కలు ఈనెల చివరి కల్లా 100శాతం నాటాలని పేర్కొన్నారు. మున్సిపాలిటీల వారిగా తమకు కేటాయించిన టార్గెట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.తాగునీటి సరఫరా లీకేజీలు లేకుండా వాటర్ పొల్యూషన్ కాకుండా చూడాలన్నారు.ఆస్తిపన్నులను సకాలంలో సేకరించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల కులవృత్తులపైనే ఆధారపడిన వారి ఆర్థిక అభివృద్ధి కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించడంకోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలనగావించి, అర్హుల జాబితా సిద్ధం చేయాలన్నారు. ఆసరా పెన్షన్ల పంపిణీ సకాలంలో జరగాలని పెన్షన్ దారులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీలలోని సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావడం లేదని అట్టివారి సమాచారం మున్సిపల్ కమిషనర్లు ఇకనుంచి తెలియజేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. విధుల పట్ల ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. సమావేశాలలో సంబంధిత సెక్షన్ అధికారులు మాత్రమే సమాధానాలు చెప్పాలని తెలిపారు. కొన్ని మున్సిపాలిటీలలో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షన్ అన్ని గ్రూపులలో అప్‌డేట్ చేయాలని తెలిపారు. మోడ్రన్ మాకనైజ్డ్ దోబీగాట్ల నిర్మాణాలు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి,కోదాడ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,తిరుమలగిరి దండు శ్రీను, మెప్మాపీడీ రమేశ్‌నాయక్, మున్సిపల్ జీకేడీ.ప్రసాద్,అన్ని సెక్షన్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



యువత స్వయంకృషితో ఎదగాలి
నవతెలంగాణ-మద్దిరాల

యువత స్వయం కృషతో ఎదగాలని తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.గురువారం మండలకేంద్రంలో నాగెళ్ళి భారతకుమార్‌కు చెందిన నూతన షాపింగ్‌మాల్(ఎన్‌బీకే)ను ప్రారంభించి మాట్లాడారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి స్వయంకృషితో ఎదిగి ఉన్నతస్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.తాము ఎన్నుకున్న వ్యాపారరంగంలో పట్టుదలతో కృషి చేయాలన్నారు.మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లాఅధ్యక్షుడు ఎస్ఏ.రజాక్,ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, జెడ్పీటీసీ కన్నా సురాంభవీరన్న, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, రెడ్డిగూడెం ఎంపీటీసీ నాగెళ్లి శ్రీలత శ్రావణ్‌కుమార్,తహసీల్దార్ అమీన్‌సింగ్,ఎంపీడీఓ సరోజ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ ఎస్సైగా హరికృష్ణ
నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్నగర్ ఎస్సైగా హరికృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు.హరికృష్ణ గతంలో నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి సూర్యాపేట జిల్లా నాగారం,మోతె, ఆత్మకూర్‌ఎస్‌లో ఎస్సైగా పనిచేశారు.సూర్యాపేట వీఆర్ నుండి హుజూర్‌నగర్‌కు బదిలీ అయ్యారు.

మహిళ దారుణహత్య

చివ్వెంల : తనతోపాటు నాలుగేండ్లు సహజీవనం చేసిన మహిళను విచక్షణారహితంగా కొట్టి హతమార్చిన సంఘటన మండలంలోని కోమటికుంటశివారులో గురువారం చోటు చేసుకుంది.ఎస్సై విష్ణుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం..సూర్యాపేట మున్సిపల్‌పరిధిలోని పిల్లలమర్రికి చెందిన ఇరుగు మల్సూర్ నీలమ్మ దంపతుల కూతురు ఉప్పలమ్మను 12 ఏండ్ల కింద కోమటికుంట గ్రామానికి చెందిన గట్టు ఉప్పలయ్యతో వివాహం చేశారు.కొడుకు పుట్టిన తర్వాత అనారోగ్యంతో ఉప్పలయ్య మృతి చెందాడు.ఆ తర్వాత చివ్వెంల మండలం గాయంవారి గూడెం ఆవాసం టీకంతండాకు చెందిన ధరావత్ రవితో నాలుగేండ్లుగా ఉప్పలమ్మ సహజీవనం చేస్తూ ఉంది.ఈ క్రమంలో ఆమె పేరును ధరావత్ ఉమాగా మార్చుకొని జీవిస్తున్నారు.నిన్న ఉదయం నుండి ఉప్పలమ్మ అలియాస్ ఉమాతో గొడవ జరగగా రాత్రి విచక్షణారహితంగా కొట్టడంతో ఉప్పలమ్మ సొమ్మసిల్లి పడి ఉంది.దీంతో ఉప్పలమ్మ తల్లి నీలమ్మను పిలుచుకొని వచ్చిండు.ఉమ ఎంతకూ లేవకపోవడంతో రవి అక్కడనుంచి పరారయ్యాడు. రవికి సైతం అంతకుముందే వివాహమైంది.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు..



కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా జంగయ్యయాదవ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి గ్రామానికి చెందిన ఎల్లాంల జంగయ్య యాదవ్ కాంగ్రెస్‌మండలఅధ్యక్షునిగా ఎన్నికయ్యారు.సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి, సాధారణ కార్యకర్త స్థాయి నుంచి క్రమశిక్షణ కలిగిన సీపీఐ(ఎం)లో పనిచేసి , కాంగ్రెస్‌లో చేరి నేడు ఆ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.ఈయన 2006లో సీపీఐ(ఎం) ఉపసర్పంచ్‌గా గెలుపొందారు.అనంతరం భువనగిరి సింగిల్ విండో వైస్‌చైర్మెన్‌గా 2012లో ఎన్నికయ్యారు. కాగా 2019లో కాంగ్రెస్‌లో చేరి నమాత పల్లి గ్రామ సర్పంచ్‌గా వారి భార్యను పోటీ చేయించి గెలిపించారు. జూలై 5 2023లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఈయన ఎన్నిక పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థుల ఉద్యమఫలితమే వైద్య కళాశాల

భువనగిరి: విద్యార్థుల ఉద్యమ ఫలితంగానే యాదాద్రి భువనగిరి జిల్లాలో వైద్య కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లగొర్ల మోడీ రాందేవ్ తెలిపారు.గురువారం స్థానిక బీసీ హాస్టల్ ప్రాంగణం వద్ద బీసీ విద్యార్థుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017 నుండి యాదాద్రి జిల్లాకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని ఉద్యమాలు చేశామన్నారు.ప్రభుత్వంస్పందించి కళాశాల మంజూరు చేసినందుకు వైద్య ఆరోగ్య శాఖకు ధన్యవాదాలు తెలిపారు.వైద్యకళాశాలలో 100 సీట్లకు బదులు 150కు పెంచాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా వాసులకు కనీసం 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బిల్లా సంతోష్‌నేత, వర్గాల కృష్ణయ్య, శేఖర్, నాగరాజుగౌడ్, వీరేశం, రామకృష్ణ పాల్గొన్నారు.



అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని 8వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి గురువారం ఆ వార్డు కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండెబోయిన రవికుమార్‌యాదవ్, దేశెట్ల బిక్షం, గుండెబోయిన నర్సింహా, గోపనబోయిన మహేశ్, ముస్కు నవీన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రమేశ్‌చారి, రాజు, బిక్షపతి, ఎలమోని ఆగయ్య, పులిపాటి ప్రశాంత్, లింగస్వామి ఉన్నారు.



గీత కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

- **తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాములు**

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గీత,కల్లుగీత కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు కోరారు.మండల కేంద్రంలో గురువారం రహదారి బంగ్లా వద్ద నిర్వహించిన సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కల్లుగీత కార్మికులకిచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.గీత కార్మికుల హక్కుల సాధన కోసం 10న జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్నధర్నాకు గీతకార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.సభ్యత్వం ఉన్న ప్రతి గీత కార్మికునికి మోటార్ బైకులు, రాష్ట్ర టాడి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి, గీత కార్మికులందరికీ ఉచితంగా సేఫ్టీ మోకులు అందించాలని డిమాండ్ చేశారు.బీసీ కుల వృత్తిదారులకు ప్రభుత్వం ఇస్తామన్న రూ.లక్ష ఆర్థిక సహాయం గౌడ కులస్తులకు,కల్లుగీత కార్మికులకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.గీత కార్మికులందరికీ సాధారణ మరణాలకు కూడా రూ.5లక్షలిచ్చేవిధంగా గీతన్నబీమా పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వృత్తిలో ప్రమాదవశత్తూ చెట్టుపై నుండి కింద పడి మృతి చెందిన, శాశ్వతగాయాలైన కార్మికులకు ఇస్తున్న ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.మెడికల్ బోర్డు నిబంధనలు తొలగించాలని చెప్పారు.సొసైటీలకు ఐదెకరాల భూమి కేటాయించి, కల్లుకు మార్కెట్, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు ప్రభుత్వం రూ.5వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని కోరారు. 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నేమిలే మహేందర్ గౌడ్, బత్తిని బిక్షం,జిల్లా ఉపాధ్యక్షులు మోరిగాడి రమేష్, కోరుకొప్పల కృష్ణయ్య,జిల్లా కమిటీ సభ్యులు కోల వెంకటేష్,పాండవుల లక్ష్మణ్,బత్తిని సత్యనారాయణ,నాయకులు నెమిలె రాజయ్య, లోడ మల్లయ్య, ఘనగాని మల్లేష్,మోరిగాడి అశోక్, మోరిగాడి ఆంజనేయులు,దూడల రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కడుపు నింపని మధ్యాహ్నభోజన పథకం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా మధ్యాహ్నం భోజన పథకం గురించి చెప్పుకుంటుందని, ఈ పథకం విద్యార్థుల కడుపు నింపడం లేదని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు.గురువారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.ఎస్ఎఫ్ఐ బృందం పాఠశాలలో ఉన్న వసతులను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించింది.ఈ సందర్భంగా పేరుకు పోయిన సమస్యలను ఎస్ఎఫ్ఐ దృష్టికి విద్యార్థులు తీసుకొచ్చారు.నాసికమైన భోజనం పెడుతున్నారని,రుచి ఉండడం లేదని విద్యార్థులు పేర్కొంటున్నారన్నారు.ఇంటి నుండి టిఫిన్‌బాక్స్ తెచ్చుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా చెప్పుకుంటున్న మధ్యాహ్న భోజనపథకం నాసిరకంగా పెట్టడం వల్ల ,ఆలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అది నిరుపయోగంగా మారిపోయిందన్నారు.అనంతరం నాయకులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు ఉన్నప్పటికీ స్కూలుకు స్వీపర్ లేకపోవడం, అటెండర్ లేకపోవడం వలన అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు.మరుగుదొడ్లు ఎప్పుడో వారంలో ఒకసారి శుభ్రం చేసి వెళ్లిపోతున్నారని, దీనివల్ల దుర్వాసన వస్తుందని వివరించారు.వర్షాకాలంలో వ్యాధులు వచ్చే ప్రబలే ప్రమాదం ఉందని, పాఠశాలకు ఒక స్వీపర్‌ను, అటెండర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు.స్కూల్‌లో తమ దృష్టికి వచ్చిన సమస్యలను డీఈఓ దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు కందుల నాగరాజు, కంతి విక్రం, సభ్యులు కాముని ప్రణయ్,ప్రదీప్,శ్రీకాంత్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో ప్రభుత్వ వైద్య కళాశాల

నవతెలంగాణ-ఆలేరురూరల్

యాదగిరిగుట్టకు ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య అన్నారు. గురువారం మండలంలోని కొలనుపాక గ్రామంలో విలేకర్లతో మాట్లాడారు.ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.గుట్టలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రికి అనుసంధానం చేస్తున్నట్లు ఉత్తర్వులు పేర్కొన్నారు గతంలో సీఎం కేసీఆర్ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు శాసనసభ్యురాలు గొంగిడి సునీత, డీసీసీబీ ఛైర్మెన్ మహేందర్‌రెడ్డి కలిసి యాదగిరిగుట్టలో వైద్య కళాశాల ఏర్పాటుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. వైద్య కళాశాలతో పాటు 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సంతోష్‌కుమార్, వార్డు సభ్యులు జంగా పరుశరాములు, నాయకులు నర్సింహ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్



మండలంలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన బండి రాజు కుమారుడు అనారోగ్యం బాగా లేకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స ఆస్పత్రుల ఖర్చుల నిమిత్తం కొరకు ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో 60 వేల రూపాయల సీఎం సహాయనిది చెక్కును సర్పంచ్ ఒంగల శ్రీశైలం గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆశయ, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండి నరేందర్ ,యువత అధ్యక్షుడు అన్నపురెడ్డి యాకు ,సోషల్ మీడియా కన్వీనర్ బండి రాజు, వార్డు సభ్యులు సత్యనారాయణ, శాంతమ్మ, సబిస్టేను ,ఆంజనేయులు ,పోచయ్య, పార్టీ సీనియర్ నాయకులు పాండరి, కృష్ణమూర్తి, వెంకట్‌రెడ్డి,బాలయ్య,బాలస్వామి,బాలయ్య, భిక్షపతి,వెంకటేష్,కర్నాకర్, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని శర్బనాపురం గ్రామానికి చెందిన సిరిగిరి సారయ్యకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.20 వేల చెక్కును గురువారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అంగడి భిక్షపతి అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోడవిజయ్, నాయకులు బుగ్గస్వామి, కందులయాదగిరి ,కన్నెసోములు, మల్లంబాబు,రామచర్ల సిద్ధులు, సుధగాని పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలివ్వాలి



- **సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

గ్రామ పంచాయతీ కార్మికులందర్ని పర్మినెంట్ చేయడంతో పాటు కనీసవేతనం నెలకు రూ.21 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం పోచంపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు వారి సమస్యలపై చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.51 తీసుకొచ్చి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని అమలుచేస్తుందన్నారు.దీనిని సవరించాలని డిమాండ్ చేశారు.గ్రామంలో చెత్తాచెదారం,జంతు కళేబరాలు, కుళ్లిపోయిన శవాలను తొలగిస్తూ మురుగుకాల్వలను శుభ్రం చేస్తూ జీవితాంతం వెట్టి చేయిస్తున్నారని,వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికులందరికీ కనీసవేతనం రూ.21 వేలివ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినేంట్ చేయాలని,ఆరోగ్యభద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేశారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి సమ్మెకు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్యాల చంద్రకాంత్,యాదయ్య, జంగయ్య,లోడ యాదయ్య,భాస్కర ఈశ్వర్,రమేష్,చారి, రఘు,నాగేష్, వీరస్వామి,సుశీల,ముత్తమ్మ, జయ,యశోద,యాదమ్మ, నాగేష్,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు.సమ్మెకు సీపీఐ(ఎం) మండలకమిటీ మద్దతు తెలిపింది.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి అనిల్‌కుమార్, సీపీఐ(ఎం) మాజీ మండల కార్యదర్శి వల్లంభట్ల శ్రీనివాసరావు,మండల నాయకులు నాగార్జున,గూడెపు ఎల్లయ్య, బండిసోమయ్య, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు.ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్యసీఐటీయూ జిల్లా నాయకులు జిల్లా నాయకులు మోరిగాడి రమేష్, జిల్లా నాయకులు బోడహనుమంతు, గ్యాద పాక రమేష్, బాబురెడ్డి,జహంగీర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తుర్కపల్లి సురేందర్,వడ్డెబోయిన వెంకటేశం,కొండె నర్సింహ, ఎడవెల్లి ఎల్లమయ్య, మధు, రాజు, స్వామి, రాములు, కౌసల్య, భారతమ్మ, లింగమ్మ, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన సమ్మె జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య కోరారు.జీపీ కార్మికుల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మోరిగాడి రమేష్. జిల్లా నాయకులు బోడహనుమంతు, యాదపాక రమేశ్, బాబురెడ్డి, జహంగీర్, బాబు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: గ్రామ పంచాయతీ కార్మికులు మండలకేంద్రంలో సమ్మె నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా చైర్మెన్ దాసరి పాండు, సీఐటీయూ నాయకులు ర్యాకల శ్రీశైలం, సిద్దంకి యాదగిరి, గంగోజి లక్ష్మికాంత్, పొట్టబాలయ్య,గుండె అండమ్మ, బాలమణి, తుడు మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా విమర్శించారుగ్రామ పంచాయతీ కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెలో పాషా పాల్గొని మాట్లాడారు.వ్యవసాయ కార్మికసంఘం మండల అధ్యక్షులు గంగదేవి సైదులు, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్‌లు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సమ్మెలో గ్రామ పంచాయతీ యూనియన్ ప్రధానకార్యదర్శి గుడ్డేటి పాపయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మాంద్ర శ్రీను, వెల్మర్తి నర్సింహా, ఎర్ర రాజు, గరిసె శంకర్, చింతల శివాజీ, శ్రీశైలం, జెర్రిపోతుల నవ్య, మల్లమ్మ, నిర్మల, పద్మ, యాదమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.





భువనగిరిరూరల్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ జిల్లా చైర్మెన్ దాసరి పాండు డిమాండ్ చేశారు.ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల సమ్మెనుద్దేశించి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ సలహాదారులు పైళ్ల గణపతి రెడ్డి, జిల్లా కన్వీనర్ పొట్ట యాదమ్మ,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, మండల అధ్యక్షులు రెడ్డబోయిన ఐలయ్య, ఎల్లేష్ కోటేష్ కుమార్, అంజమ్మ, జ్యోతి, లక్ష్మీ లు పాల్గొన్నారు.

రాచకొండ రైతులందరికీ పట్టాలివ్వాలి



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రాచకొండ లో ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని మునుగోడు కాంగ్రెస్ నాయకులు చలమల కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తాసిల్దార్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు నిర్వహించిన మహా ధర్నాలో ఆయన మాట్లాడారు.రాచకొండ ప్రాంతంలో ఫారెస్ట్,రెవిన్యూ శాఖల మధ్య నెలకొన్న భూ వివాద సమస్యను పరిష్కరించి అసైండ్,సీలింగ్,లావుని పట్టా దారులను కంప్యూటరికరణ చేసి దళిత గిరిజన,వెనుకబడిన పేద వర్గాల సాగుదారులకు న్యాయం చేయాలన్నారు. ఇందిరమ్మ పాలనలో పంచవర్ష ప్రణాళిక ప్రవేశ పెట్టి పేదలకు కూడు గూడు కల్పనకు కృషి చేసిందన్నారు. భూమిలేని నిరుపేదలైన దళిత గిరిజన లకు ఉమ్మడి రాష్ట్రంలోనే సుమారుగా 60లక్షల ఎకరాలు భూ పంపిణీ చేశారన్నారు.అత్యధికంగా తెలంగాణాలోనే పేద కుటుంబాలకు లబ్ది చేకూరిందన్నారు.కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కరెంటు,ఊట బావులు, పంపు సెట్,కాడి ఎద్దులను,పాడి ఆవులను , సురక్షిత మంచినీరుకై చేతి పంపులను ఏర్పాటు చేశారన్నారు. తండాలను, గూడెంలను అభివృద్ధిలోకి తెచ్చిందన్నారు. నేడు కెసిఆర్ అలాంటి పంట భూములో హరితహారం,ధరణి పేరుతో లాకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు.పోడు భూములపేరుతో వందల దరఖాస్తులు తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం నూటికి ఒక్కరికి అన్నట్లుగా పట్టాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. 16వందల పోడు దరఖాస్తులో 70మందికి పట్టాలు ఇచ్చి గొప్పలు చెప్పు కోవడం ఏంటని ప్రశ్నించారు. ఫారెస్ట్ శాఖా అనుమతి లేదంటూ కుంటి సాకులు చెప్తున్నారన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు పరచి సాగులో ఉన్న అందరికి పట్టా పాసు పుస్తకాలు ఇస్తామన్నారు.కెసిఆర్ స్పందించకుంటే సీసీఎల్ఏ వద్ద సంబంధిత రైతులతో మహా రైతు ధర్నా చేస్తామని హెచ్చరించారు.అవసరం అయితే ఢిల్లీ స్థాయిలో పోరాటం చేయడానికి వెనుకాడేది లేదన్నారు.రాచకొండ రైతులకు న్యాయం జరిగే వరకు గిరిజనులకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి సతీష్, మాజీ ఎంపీపీ వాంకుడోతు బుజ్జి, మన్నె నర్సిరెడ్డి, గూడూరి వెంకట్ రెడ్డి, చిలక రాజు బిక్షపతి, మందుల బాలకృష్ణ, ఎండి అక్బర్ అలీ,రాస మల్ల యాదయ్య,రత్తిపల్లి యాదయ్య, కాట్రోత్ రవి, మారయ్య,శీను,వీరమల్ల స్వామి, పలువురు గిరిజనులు రైతులు పాల్గొన్నారు.

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

నవతెలంగాణ-చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 11వ వార్డును ఆయన సందర్శించి, సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నట్టు తెలిపారు. మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, ఎంఎస్.గౌడ్, బొంగు జంగయ్య, చింతకింది పాండు, కానుగు శేఖర్, గోశిక నర్సింహా, ఉడుగు రమేశ్‌గౌడ్, తాడూరి పరమేశ్, పోలోజు శ్రీనివాస్‌చారి, పస్తం గంగరాములు, బత్తుల నర్సింహా, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎంపీపీపై అవిశ్వాసం



- **ఆర్డీఓకు ఫిర్యాదు చేసిన ఎంపీటీసీలు**

సంస్థాన్‌నారాయణపురం: ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్‌చందర్‌రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు 11 మంది ఎంపీటీసీలు గురువారం చౌటుప్పల్ ఆర్డీవో వెంకటుపేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు చేసిన వారిలో తొమ్మిది మంది అధికార బీఆర్ఎస్ చెందిన వారు కాగా సీపీఐ,సీపీఐ(ఎం)లకు చెందిన ఎంపీటీసీలు ఉన్నారు. ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు హైదరాబాదులోని ఓ హోటల్‌లో రహస్య సమావేశం నిర్వహించినట్టు తెలిసింది.మునుగోడు ఉపఎన్నికలకు ముందు నుంచి ఎంపీపీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు.చౌటుప్పల్ మండలం ఆందోల్ మైసమ్మ వద్ద కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి వ్యతిరేకంగా అసమ్మతివాదులు నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ భర్త ప్రేమ్‌చందర్‌రెడ్డి పాల్గొని ప్రసంగించడం అప్పట్లో పలువుర్ని ఆశ్చర్యానికి గురి చేసింది.ఉపఎన్నికల్లో గెలుపు సాధించేందుకు అసమ్మతివాదులను చేరదీశారు.వారి అవసరాలను తీర్చిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఉపఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు.గెలపొందిన కొద్ది రోజుల్లోనే ఎంపీపీపై అవిశ్వాస వేటు వేస్తారని పలువురు అనుమానించారు.కానీ కూసుకుంట్ల స్తబ్దంగా ఉన్నారు. అయినా ఎంపీపీ తన వ్యవహార శైలిని మార్చుకోకుండా శాసనమండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వంచన చేరినట్టు ప్రచారం జరిగింది.సుఖేందర్‌రెడ్డి కుమారుడు అమిత్‌రెడ్డికి మునుగోడు టిక్కెట్ ఇస్తారనే ప్రచారం కావడంతో ఎంపీపీ అమిత్‌రెడ్డిని మండలంలో తిప్పడం ప్రారంభించారు.దీనికి తోడు మండలకేంద్రంలో అక్రమ పద్ధతుల ద్వారా తను కొనుగోలు చేసిన ప్రభుత్వస్థలానికి అనుమతులు ఇప్పించడంలో ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని ఆరోపణలు చేసినట్లు ప్రచారం జరిగింది.మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు వచ్చిన ఎమ్మెల్యే ప్రోగ్రామ్‌ల్లో ఎంపీపీ భర్త పాల్గొనకపోవడం పరిపాటిగా ఎంపీపీ భర్త వ్యవహార శైలి నచ్చని ఎమ్మెల్యే కూసుకుంట్ల అనుచరవర్గం ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సన్నద్ధమైనట్టు తెలుస్తుంది.అవిశ్వాస తీర్మాన పత్రాలపై 11 మంది ఎంపీటీసీలు సంతకాలు పెట్టి ఆర్డీఓకు అందజేశారు.దీనికి చిమిర్యాల సర్పంచ్ దోనూరు జైపాల్‌రెడ్డి నాయకత్వం వహిస్తున్నట్టుప్రచారం జరుగుతుంది.మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా అందులో టీఆర్ఎస్9, సీపీఐ(ఎం) 2,సీపీఐ ఒకటి, కాంగ్రెస్‌ఒకటి గెలుపొందాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ శివరాత్రి కవిత ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరింది.ఎంపీపీ స్థానం జనరల్ మహిళ కావడంతో చెమిర్యాలలో సీపీఐ(ఎం) నుంచి సర్పంచ్‌గా గెలుపొందిన దోనూర్ జైపాల్‌రెడ్డి తన భార్య దోనూరు శ్రావణిని ఎంపీపీగా చేసేందుకు బీఆర్ఎస్‌లో చేరి తన భార్యకు ఎంపీటీసీ టికెట్ తెచ్చుకున్నారు.ఎంపీపీ స్థానం దక్కించుకునేందుకు బీఆర్ఎస్ 9 స్థానాలను కైవసం చేసుకుంది. జైపాల్‌రెడ్డి తన భార్యను ఎంపీపీగా చేసేందుకు అప్పట్లో సర్వ ప్రయత్నాలు చేసి విఫలం చెందారు.అప్పటికే గుత్త ఉమాప్రేమ్‌చందర్‌రెడ్డికి ఇచ్చిన మాట ప్రకారం ఎంపీపీ చేశారు.కానీ ఎంపీపీ మాత్రం ఉప ఎన్నికల ముందు నుంచే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వ్యతిరేకంగా పనిచేయడం ప్రారంభించారు.దీనిని జీర్ణించుకోలేని ఎమ్మెల్యే అనుచర వర్గం అవిశ్వాస తీర్మానానికి సిద్ధపడుతున్నట్టు తెలుస్తుంది.ఎమ్మెల్యే పాత్ర లేకుండా అనుచర వర్గం ఇట్లాంటి నిర్ణయాలు ఎందుకు తీసుకుంటారా అనే చర్చ జరుగుతుంది.



మంత్రిని కలిసిన జెడ్పీ చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి జిల్లాగా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా జిల్లా పరిషత్ చైర్మెన్‌గా ఎంపికైన ఎలిమినేటి సందీప్‌రెడ్డి నాలుగేండ్లైన సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని హైదరాబాద్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయనకు శ్రీ యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.ఆయన వెంట సూర్యాపేట జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు ఉన్నారు.



ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న ఖుర్షీద్‌పాషా

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రేమసేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్,పాత్రికేయులు,సామాజిక సేవకులు,తెలంగాణ ఆర్టీఐ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఖుర్షీద్ పాషా ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు.బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంస్థ ఈ అవార్డులను ఏర్పాటు చేయగా,రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సంఘం చైర్మన్ కె. వాసుదేవ రెడ్డి,ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌లు అందజేశారు.ఈ కార్యక్రమంలో దైవజ్ఞ శర్మ,సునిత సతి,సంపత్ కుమార్, వాసు ఒన్స్ మోర్,కార్పొరేటర్లు,నిర్వాహకులు వికలాంగుల సంస్థ ఫౌండర్,అధ్యక్షులు మొహమ్మద్ మున్నా,షేఖ్ నయీం తదితరులు పాల్గొన్నారు .

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికులకులందరూ న్యాయపరమైన సలహాలు సూచనల కోసం న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.మురళీమోహన్ పిలుపునిచ్చారు.భువనగిరికి చెందిన భవన నిర్మాణ కార్మికురాలు గుణమైన లక్ష్మీ లేబర్ కార్డు కోసం మీ సేవలో దరఖాస్తు చేసుకున్నా, వివిధ కారణాల వల్ల లేబర్‌కార్డు రాకపోవడంతో, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పారాలీగల్ వాలంటీర్ కృషి చేసి తెచ్చిన లేబర్ కార్డును భవన నిర్మాణ కార్మికురాలు గుణమైన లక్ష్మీకి గురువారం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ సంఘటిత, అసంఘటితరంగంలోని కార్మికులకులందరూ జిల్లా కలెక్టరేట్‌లోని కార్మికశాఖ కార్యాలయంలో సంప్రదించి, తప్పనిసరిగా లేబర్ కార్డు పొందాలని కోరారు.లేబర్ కార్డు ద్వారా లభించే అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్, భవన్ నిర్మాణ కార్మికురాలు లక్ష్మీ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీకి చెందిన తొర్పునూరి కృష్ణగౌడ్ నెల రోజుల క్రితం అనారోగ్యానికి గురై మరణించాడు. అతనితో విద్యనభ్యసించిన 1993-94 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఏర్పాటుచేసిన రూ.62వేలను గురువారం కృష్ణ భార్య మంజులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దండ అరుణ్‌కుమార్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గోశిక కరుణాకర్, ఉడుగు మల్లేశ్‌గౌడ్, చెరుకు శ్రీశైలం, అశోక్, శ్రీకాంత్‌చారి, తొర్పునూరి మల్లేశం, అక్బర్, బడుగు జయప్రకాశ్, వెంకటేశ్వర్లు, ఎల్.మల్లేశ్, భూపాల్, గోశిక బాలకృష్ణ, బొంగు బాదుషా, లోడె వెంకటేశ్, కవిత పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల ఏర్పాటు నిరసన దీక్షలు

నవతెలంగాణ-వలిగొండరూరల్

వలిగొండ మండలం నుంచి వేములకొండను నూతన మండలం గా ఏర్పాటు చేయాలనే కోరుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమములు నేటికీ 349 రోజులకు చేరినవి. వేములకొండను మండలం గా ప్రకటించవలెనని సుదీర్ఘకాలంగా నిరసన దీక్షలు కొనసాగిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని అర్హతలు, మౌలిక సదుపాయాలు కలిగిన వేములకొండను మండలముగా ప్రకటించాలని అఖిలపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో వేములకొండ సాధన సమితి సభ్యులు, యువకులు, మహిళలు కొనసాగుతున్న పాల్గొన్నారు.

శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని వినాయకచౌరస్తా వద్ద గురువారం బీజేపీ భువనగిరి పట్టణ అధ్యక్షుడు పాదరాజు ఉమాశంకర్‌రావు ఆధ్వర్యంలో జనసంఘ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగరావు,పడమటి జగన్మోహన్‌రెడ్డి, జనగాం నర్సింహాచారి, రత్నపురం బలరాం, కృష్ణాచారి, మహబూబ్, నగేశ్, నువ్వుల నర్సింహ పాల్గొన్నారు.

వాటర్‌ప్యూరిఫైయర్ షాపు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ పరిధి మోత్కూర్‌రోడ్‌లో చాగంటి ప్రశాంత్ ఏర్పాటు చేసుకున్న పీవీ వాటర్ సొల్యూషన్స్ ప్యూరిఫైయర్ షాపును గురువారం తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజని రాజశేఖర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అజయ్, క్రాంతి, మధు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఎంపీపీ నెమ్మాది భిక్షం కాలుకు తొంటి నరం తెగి సూర్యాపేటలోని శివజ్యోతి ఆస్పత్రిలో డాక్టర్ శస్త్రచికిత్స నిర్వహించుకుని చికిత్స పొందుతుండగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి ఎంపీపీని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు యాట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

10 నుండి రైతు బీమా నమోదు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఈనెల 10 నుండి రైతు బీమా నమోదు కార్యక్రమం ప్రారంభ మవుతుందని మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా అర్హులైన రైతులు రైతు బీమా ఆగస్టు 5 వరకు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, 18 సంవత్సరముల నుండి 59 సంవత్సరముల మధ్య వయసు కలిగి జూన్ 18 లోపు పట్టాదారు పాసుపుస్తకం పొందినవారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.

ఘనంగా డాక్టర్ రాజ్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పల్లె పల్లెకు వైద్యం పేరుతో ఉచిత వైద్య సేవలు అందిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ చావ రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు గురువారం కేక్ కట్ చేసి, యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని అమ్మబడి అనాథాశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. యాదాద్రి పుణ్యక్షేత్రంలో వృద్ధుల సౌకర్యార్థం రెండు వీల్ చైర్లను దేవస్థానానికి బహుకరించారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని ఇండియా మిషన్ స్కూల్లో చదువుతున్న విద్యార్థికి తన పుట్టినరోజు సందర్భంగా స్కూల్ ఫీజు చెల్లించి ఆ విద్యార్థికి చదువు కొనసాగించడానికి సహాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆశ్లేష, హాస్పిటల్ సిబ్బంది, అనాథాశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన పోతరాజు లావణ్య,మహేష్‌కు సీఎంఆర్ఎఫ్ నుండి రూ.60వేల చెక్కు మంజూరుకాగా గురువారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ పథకం పేద ప్రజలకు గొప్పవరం లాంటిదన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ మన్నే శ్రీధర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు సదగళ్ళ పెద్దులు, యువజన విభాగ కార్యదర్శి ప్యారాలం అనిల్, నాయకులు వడ్లకొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు నివాళులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని ధర్మపురం గ్రామానికి చెందిన నెమ్మాది దుర్గమ్మ గురువారం మరణించారు. ఆమె మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు నివాళులర్పించి, వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనులు పూర్తిస్థాయిలో వేగవంతం చేయాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోకారం గ్రామంలో ప్రాథమిక పాఠశాల సందర్శించి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్భాటంగా తీసుకొచ్చిన మన ఊరు- మనబడి అనే పథకం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మన ఊరు -మనబడి పనులు ప్రభుత్వం చొరవ తీసుకుని, నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా గోకారం ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు పాఠశాల ఉండగా మూడు తరగతులకి మాత్రమే తరగతి గదులు ఉన్నాయన్నారు. ఐదవ తరగతి వరకు పాఠశాల ఉండడంతో ఇంకా రెండు తరగతుల విద్యార్థులు బయట వరండాలో కూర్చోవాల్సి వస్తోంది అన్నారు. ప్రభుత్వం వెంటనే రెండు తరగతుల గదులు పొడిగిస్తూ గదులు నిర్మాణం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేములకొండ వంశీ, చెరుక్కు సుదర్శన్, కంచర్ల శివ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల మహాధర్నా నుజయప్రదం చేయాలి

నవతెలంగాణ-హుజూర్ నగర్‌టౌన్

కార్మికుల హక్కుల సాధనకై ఈనెల 7న సూర్యాపేటలో నిర్వహించే కార్మికుల మహాధర్నాన్ని జయప్రదం చేయాలని జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ కోరారు. గురువారం స్థానిక శాంతి స్థూపం వద్ద మహాధర్నా కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. కార్మికులు వెల్ఫేర్ బోర్డు సంక్షేమ నిధుల కోసం దరఖాస్తు చేసుకొని సంవత్సరాలకు తరబడి ఎదురు చూస్తున్నారని దరఖాస్తులను పరిష్కరించడంలో కార్మిక శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారుల అలసత్వం వల్ల గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో మూడు వేలకు పైగా పెండింగ్ క్లైములు ఉన్నాయని తెలిపారు. వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమ కోసం మాత్రమే ఖర్చు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం నిర్వహించే ఈ మహాధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పతల వెంకన్న, జడ్డు బాల శౌరిరెడ్డి, షేక్ ముస్తఫా, పల్లపు రామకృష్ణ, శీలం వేణు, గుండు వెంకన్న, దారా శ్యామ్, నకిరికంటి అంజయ్య అశోక్ రాజు, సీతారాములు, రఫీ, సతీష్, కోటయ్య, ధరావత్ లక్ష్మి, గోమి, యాదమ్మ, సైదమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రంథాలయభవనానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిలుకూరు

నూతన గ్రంథాలయ భవనానికి 30 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం హర్షించదగ్గ విషయమని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ అంబాల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. గత 80 సంవత్సరాల క్రితం నిర్మించిన గ్రంథాలయం శిథిలావస్థకు చేరడంతో అదే స్థలంలో నూతన గ్రంథాలయ నిర్మాణం చేపట్టడంతో హైదరాబాదులోని గోల్కొండ అకాడమీ చైర్మెన్ బెల్లంకొండ సైదులు తన వంతు సహాయంగా 30 వేల రూపాయల చెక్కును అందించారని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి గ్రంథాలయ నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దొడ్డ సురేష్ బాబు, పిల్లుట్ల కృష్ణయ్య, బెల్లంకొండ ఉపేందర్, అమరగాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపు జన సమీకరణ సన్నాహక సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈ నెల 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ వరంగల్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేస్తున్న సందర్భంగా ఆలేరు పట్టణ కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో బీజేపీ ఆలేరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అధ్యక్షతన ఆలేరు నియోజకవర్గం స్థాయి జనసమీకరణ సన్నాహక సమావేశం గురువారం నిర్వహించారు.అనంతరం డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఆహ్వానితులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా పఠాన్ చెరువు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధగాని హరిశంకర్‌గౌడ్ సమావేశాన్నుద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.శ్రీనివాస్‌గౌడ్, పిసరి తిరుమల్‌రెడ్డి, జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య, సముద్రాల శ్రీనివాస్, జహంగీర్, ఆనంద్‌గౌడ్, మరారి బీరప్ప, కళ్లెం శ్రీనివాస్‌గౌడ్, తడిసిన మల్లారెడ్డి, దూసరి రాఘవేంద్ర, నందగంగేష్, పస్తం అంజనేయులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ క్రీడాకారులకు పండ్లు,బిస్కెట్లు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో గురువారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ఆవరణలో, తెలంగాణ క్రీడా ప్రాంగణంలో,ఉమ్మడి నల్లగొండ జిల్లా బాలికల ఫుట్‌బాల్ జట్టుకు ఎన్నికై, శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు వార్డు కౌన్సిలర్ దాసి నాగలక్ష్మి సంతోష్ జన్మదిన పురస్కరించుకొని అరటిపండ్లు,బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ జైనుద్దీన్,ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, చొల్లేటి నాగభూషణము తదితరులు పాల్గొన్నారు.

మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం

నవతెలంగాణ-నాగారం

మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం అని పనిగిరి గ్రామ సర్పంచ్ గట్టు నరసింహారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ప నిగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో హరితహారంలో భాగంగా ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓడి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి జిందగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ పూలమ్మ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐకి జంగపల్లి సాయికి సంబంధం లేదు

కోదాడరూరల్:ఎస్ఎఫ్ఐకు జంగపల్లి సాయికి ఎలాంటి సంబంధం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భానోత్ వినోద్ నాయక్, ధనియాకుల శ్రీకాంత్ వర్మ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. సంఘ నిబంధనలను ఉల్లంఘిస్తూ, సంఘ వ్యతిరేక కార్యక్రమాలను చేపడుతున్న నేపథ్యంలో అతనిపై చర్యలు తీసుకున్నామని, విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులు

నవతెలంగాణ-భువనగిరి

దేశ ఉప ప్రధానిగా విశేష సేవలందించిన మహ నాయకుడు బాబు జగ్జీవన్‌రామ్ ఎన్ఐసీఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ తెలిపారు.గురువారం స్థానిక పద్మావతి ఒకేషనల్ కళాశాలలో బాబు జగ్జీవన్ రావు 37వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, జిల్లా కార్యదర్శి పాండాల శరత్, నాయకులు కొండోజు సాయి, వడ్డేబోయిన అవినాష్,రావుల అఖిల్,చరణ్ పాల్గొన్నారు. అదేవిధంగా జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేసిన వ్యక్తి బాబుజగ్జీవన్‌రామ్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థలచైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు, వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్: యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి నిర్వహించారు.బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట్ల స్వామియాదవ్ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శిరమైన వెంకటేష్‌యాదవ్, బెల్లిచంద్రశేఖర్‌యాదవ్, వైస్ ప్రెసిడెంట్ గుండబోయిన సురేష్‌యాదవ్,వేల్పుల యాదిమల్లయ్య, అవిశెట్టి రమేష్‌యాదవ్, ఎంపీటీసీ మల్లేష్‌యాదవ్, కావేటి స్వామియాదవ్, గుండేటి శ్రీనివాస్‌యాదవ్, కార్యదర్శి పోతుల వెంకటేష్‌యాదవ్, దండెబోయిన వీరేశంయాదవ్, తీలూజ్జురి శ్రీశైలం యాదవ్, ఉప్పలయ్య యాదవ్, గంగుల శ్రీనివాస్, శేఖర్ యాదవ్, గాజుల వెంకటేష్ యాదవ్, మరి పాండు, ఓడిచర్ల కృష్ణ యాదవ్, ఎంపీటీసీ బసవయ్య యాదవ్, బింగి జంగయ్య యాదవ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి:భారతదేశ మాజీ ఉప ప్రధాని,స్వాతంత్ర్య సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి యువతకు,ప్రజాప్రతినిధులకు ఆదర్శప్రాయమని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు.గురువారం బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య,జిల్లా నాయకులు గుండగానిరాములుగౌడ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి సంతోష్, మండల నాయకులు పరమేష్, పులుసు వెంకటనారాయణ,భాస్కర్,వెంకటేష్, జలంధర్, వెంకన్న, నాగమల్లు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్‌కేంద్రంలోని బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మల శ్రీనివాస్, గీత సొసైటీ అధ్యక్షుడు బీసు సత్తయ్య రాజు, టి.నర్సింహ, చంద్రయ్య, భూపాల్ పాల్గొన్నారు.

నాగారం : బాబు జగ్జీవన్ రావ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి ని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆవుల వెంకన్న, చిప్పలపల్లి ఉపేందర్ , చిప్పలపల్లి మల్లేష్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణ కేంద్రం లో జగ్జీవన్ రామ్ వర్ధంతి ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యులు మంద శంకర్ మాదిగ, దళిత సంఘాల నాయకులు కొన్నే వెంకటేష్,సాపట్ల నరహరి ,బుగ్గ శ్రీకాంత్,మండల కన్వీనర్ సుంచు ప్రేమ్‌మాదిగ,గోపి ఆంజనేయులుమాదిగ,మైనారిటీ నాయకులు బాబాలిబాలరాజు,డి రాంనర్సయ్య,ఎన్ నర్సింహులు,ఏ నర్సింహ నవీన్ , శ్రీనివాస్ ,అందాలు. శంకరమ్మ గ్యార రేణుక రాజనీ ,శంకరమ్మ దళిత సంఘాల నేతలు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

పీఆర్టీయూ నాగార్జునసాగర్ పట్టణశాఖ ఆధ్వర్యంలో గురువారం పైలాన్ కాలనీలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు సభ్యత్వ నమోదును కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి వాటి పరిష్కారంలో పీఆర్టియూ టీఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు ఎం.ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఏ.లచ్చుమ, గౌరవాధ్యక్షులు ఎన్.రాజయ్య, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పెద్దవూర ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు వీ.వెంకటేశ్వర రెడ్డి, మండలశాఖ అధ్యక్షుడు డీ.వీరా రెడ్డి, ప్రసన్న కుమారి, నిర్మల కుమారి, వనజ కుమారి, అరుణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈదుముడి గడ్డ మాదిగల పుణ్యక్షేత్రంగా వర్ధిల్లాలి

- ఎమ్ఎస్ఎఫ్ జాతీయ సీనియర్ నాయకులు జిల్లా వెంకటేష్



నవతెలంగాణ-మర్రిగూడ

ఉద్యమాల పురిటి గడ్డ అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లాలోని ఈదుముడి గ్రామం మాదిగల ఉద్యమాల పుణ్యక్షేత్రం వర్ధిల్లాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ సీనియర్ నాయకులు జిల్లా వెంకటేష్ అన్నారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడారు. మాదిగల బలగమే ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి బలాన్ని చేకూర్చిందని అదే మాదిగ దండోరా ఎన్నో ఉద్యమాలకు నాంది పలికి ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో గొప్ప పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ఉద్యమం ఎమ్మార్పీఎస్ అని ఎన్నో అవమానాలు, బాధలు, ఇబ్బందులు, అడ్డంకులు, ధర్నాలు, జైలు గోడలు, అసెంబ్లీ ముట్టడిలు, రాస్తారోకోలు, సైకిల్ యాత్రలు, పాదయాత్రలు, రథయాత్రలు చేపడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం నేటికీ తన సుదీర్ఘ పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. 1994 జులై 7వ తేదీన 20 మందితో ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేటికీ 29 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు.నేడు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాదిగ కుటుంబ సభ్యులు ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని కోరారు.

25 వేల నగదు బహుమతి అందజేత



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొరివి వెంకన్న తన తండ్రి బుచ్చయ్య జ్ఞాపకార్థం చిట్యాల పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరానికిగాను పదవ తరగతి వార్షిక ఫలితాలలో మొదటి స్థానం సాధించిన ఉట్కూరి వినయ్ కుమార్‌కు గురువారం ఆ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 25వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది నుండి ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థికి నగదు బహుమతిని అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గోగికర్ మాధవి, ఎస్ఎంసి చైర్మెన్ పోల్లేపల్లి సత్యనారాయణ, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్మడి వెంకన్న, పిఈటి రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎంపీపీ పై అవిశ్వాసాన్ని ఆమోదించాలని వినతి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డిపై అవిశ్వాసా తీర్మానాన్ని ఆమోదించాలని కోరుతూ దేవరకొండ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో గురువారం రాజస్వ మండల అధికారికి మర్రిగూడ మండలానికి చెందిన మొత్తం 11 మంది ఎంపీటీసీలలో 8 మంది ఎంపీటీసీలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు మాట్లాడుతూ ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి తమకు సహకరించడం లేదని, వివిధ కార్యక్రమాలలో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. పలుమార్లు అతన్ని హెచ్చరించిన తమ మాటలు వినడం లేదని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో తిరుగండ్లపల్లి ఎంపీటీసీ గండికోట రాజమణి, శివన్నగూడ ఎంపీటీసీ దాసరి సునీత, అంతంపేట ఎంపీటీసీ నేనావత్ బంతులాల్, మర్రిగూడ కట్కూరి వెంకటేశం గౌడ్, దామెర భీమనపల్లి ఎంపీటీసీ సిలివేరు విష్ణు, లెంకలపల్లి ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం, రాంరెడ్డి పల్లి వెన్నెమనేని శోభ, కుదభక్ష పల్లి తుమ్మల వరప్రసాద్ ఉన్నారు.

చండూర్ సీఐ అశోక్‌రెడ్డి బదిలీ

నవతెలంగాణ-చండూర్

చండూరు సిఐ అశోక్‌రెడ్డి బదిలీపై సూర్యాపేట రూరల్‌కు వెళ్తున్నారు. చండూర్ లో రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహించారు. చండూర్‌కు నల్లగొండ సీసీఎస్ నుంచి వెంకటయ్య సిఐగా రానున్నారు.

జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్జి కళాశాల ఎదురుగా ఉన్న విగ్రహానికి, బైపాస్ జంక్షన్ వద్ద ఉన్న విగ్రహానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ పేద, అట్టడుగు, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహానీయుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ: ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం బాబు జర్జీవన్ రామ్ 39వ వర్ధంతి వేడుక ఘనంగా నిర్వహించారు ఆయన చిత్ర పఠానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి గటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజాసంఘాల జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి వెంకటయ్య, బిసి సంక్షేమ రాష్ట్రా కార్యదర్శి డాక్టర్. చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, పొట్ట సుగుణయ ,ఎమ్మార్పీఎస్ పండ్ల గోపి, గార్లపాటి గోవర్ధన్,చోళ్ళేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో గురువారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టి పీసీసీ డెలికేట్ సుంకరబోయిన నర్సింహ, నాయకులు జటంగి వెంకటనర్సయ్య, లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, యాస కర్ణాకర్ రెడ్డి, బొప్పని యాదగిరి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, ఎలిజాల నాగరాజు పాల్గొన్నారు.

దైద రవీందర్ ఆధ్వర్యంలో

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి సందర్భంగా టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దైద స్వప్న, సింగల్ విండో మాజీ చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు నమిరెడ్డి కృష్ణారెడ్డి, బొబ్బిలి నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో

తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు కమిటి కార్యనిర్వాహణ కార్యదర్శి నక్కరాంబనేష్ ముదిరాజు , రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి సైదులు, నకిరేకల్ పట్టణ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు గాదగోని ఏడుకొండలు గౌడ్, వాలుగొండ వెంకటేశ్వర్లు, కస్తూరి మోహన్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు, ఎంపీటీసీ బొజ్జ సుందర్, పిఎసిఎస్ డైరెక్టర్ నకిరేకంటి నరేందర్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, చౌగోని శ్రీను, యాసరపు వెంకన్న,

చిట్యాలటౌన్ : జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ ఆధ్వర్యంలో ఈరోజు స్వర్గీయ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా చిట్యాల సెంటర్లో గల మహనీయుల విగ్రహాల వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి, దళిత సంఘాల నాయకులు ఎడ్ల మహాలింగం, జంపాల వెంకన్న, సైదులు, జిట్టా శేఖర్, సుంచు సైదులు, వెంకటయ్య, వెంకులు, తీగల కిష్టయ్య, సుంచు లింగయ్య, జనగాం విజయ్, రాజ్ కుమార్, టోనీ, పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలో గురువారం బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో జాతీయ నాయకుల విగ్రహాల కూడలిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకుల విగ్రహాల నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణారావు, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య, తరిబిక్షం హరి, రామంజి, డైమండ్ సైజులు, కోక దేవదాసు, ఎల్ఐసి శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

- అప్పుడే గోవర్ధన్‌రెడ్డి ఆత్మ శాంతిస్తుంది
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి
- మండల అధ్యక్షునిగా కోడి గిరిబాబు



నవతెలంగాణ-చండూర్

మునుగోడు నియోజకవర్గంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, అప్పుడే దివంగత రాజ్యసభ సభ్యులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ఆత్మ శాంతిస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి అన్నారు. చండూరుకు చెందిన మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు ఆ పార్టీ మండల అధ్యక్షునిగా నియామకమైన సందర్భంగా చండూరులో గురువారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అందర్నీ కలుపుకొని పోవాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఆశపడ్డ వారందరికీ పదవులు రావని గత ఉపఎన్నికలో తనకు టిక్కెట్టు రాకున్నా పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేశానన్నారు. సమయానుకూలంగా పదవులు వాటంతట అవే వస్తాయని తెలిపారు. రానున్న ఎన్నికల యుద్ధానికి తాను సిద్ధంగా ఉన్నానని అంత సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడిగా నియామకమైన కోడిగిరి బాబును ఈ సందర్భంగా ఆయన సన్మానించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు కోడిగిరి బాబు మాట్లాడుతూ పాల్వాయి స్రవంతిరెడ్డి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అందరినీ కలుపుకొని పోయి చలమల కృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. అనంతరం అంతా ర్యాలీగా వెళ్లి చౌరస్తాలోని దివంగత రాజ్యసభ సభ్యుడు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. చౌరస్తాలో నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు తమ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బురకల బిక్షం, రహీం బాబా, రఫీ బెల్లంకొండ శేఖర్ , కర్నాటి శ్రీనివాసులు, దోనాల శ్రీనివాస్‌రెడ్డి, పంగా రామకృష్ణ, జావిద్, కర్నాటి యాదయ్య, వెంకటేశం, చొప్పరి రాజు, సురేష్ ఖలీల్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



గంజాయి తరలిస్తున్న కారు బోల్తా



నవతెలంగాణ-చిట్యాల

గంజాయిని తరలిస్తున్న కారు చిట్యాల మండల పరిధిలోని జాతీయ రహదారి పక్కన బోల్తా పడింది. చిట్యాల పోలీసుల వివరాల ప్రకారం.. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులో జాతీయ రహదారిపై గంజాయి తరలిస్తున్న కారు గురువారం ఉదయం అతివేగంగా వెళుతూ అదుపుతప్పి బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు పరారయ్యారు. పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై అవగాహన

నవతెలంగాణ-దేవరకొండ

స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై గురువారం మండలములోని పడమటిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం అవగాహన కల్పించారు. ఏపిఎం యాదయ్ డిజిటల్ లావాదేవీల వల్ల కలిగే కలిగే లాభాలు, సమయం, వనరులు ఆదా ఆదా ప అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిన్నెర యాదయ్య సీసీ శ్రీను, గ్రామ సంఘం అధ్యక్షురాలు అలివేలు, వీఓఏ కృష్ణమ్మ, వీఎల్ఈ పల్లె మున్ని, విజయ పాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-దేవరకొండ

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా అధ్యక్షుల నూనె రామస్వామి డిమాండ్ చేశారు. గురువారం గ్రామపంచాయతీ నిరవధిక సమ్మెలో భాగంగా సిపిఐ ఆఫీస్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల అందరిని పభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు .సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరు వెంకట్రాములు ,మండల కార్యదర్శి అలముని మల్లయ్య ,గ్రామపంచాయతీ నాయకులు జిల్లా వీరయ్య ,వలవతు నరసింహ, దేవరాజ్ ,వెంకటమ్మ, బొజ్జ యుద్ధయ్య ,వీరయ్య, అయోధ్య ,బాల్రాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

జూనోసిస్ డే పై అవగాహన తప్పనిసరి

నవతెలంగాణ-తుంగతుర్తి

పెంపుడు జంతువుల నుండి మానవులకు సంక్రమించే వ్యాధులపై ప్రజలకు అవగాహన అవసరమని తుంగతుర్తి ప్రాంతీయ పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ బయగాని రవి ప్రసాద్‌గౌడ్ అన్నారు.గురువారం జూనోసిస్ డే కార్యక్రమంలో భాగంగా స్థానిక పశు వైద్యశాలలో జంతువులకు వ్యాక్సిన్ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టి, ప్రజలకు అవగాహన కల్పించారు.1885 జూలై 6న లూయీ పాశ్చర్ మొదటిసారి యాంటీ రాబిస్ ఇంజక్షన్ ను, పిచ్చికుక్క కాటు కోసం తయారుచేసి విజయం సాధించడం జరిగిందన్నారు.నాటి నుండి ప్రతిఏడాది జూలై 6న జూనోసిస్ డేగా జరుపుకోవడం జరుగుతుందని వివరించారు.కుక్కలతో సన్నిహితంగా ఉండే వారికి- రేబిస్, హైడాటిసోసిస్, కసాయి వారికి- దొమ్మవ్యాధి, డెయిరీఫామ్‌లలో పనిచేసే వారికి, పశు వైద్యులకు బ్రూసెల్లోసిస్ వ్యాధి, పౌల్ట్రీ ఫామ్‌లలో పనిచేసే వారికి సిట్టకోసిస్ లాంటి వ్యాధులు సోకుతాయన్నారు.జోనోసిస్ వ్యాధులు గాలి, నీరు, ఆహారం కలుషితమైన పశు ఉత్పత్తులను వినియోగించడం ద్వారా మనుషులకు వ్యాధి సంక్రమించి ప్రాణ నష్టం వాటిల్లుతుందన్నారు.అనంతరం పెంపుడు కుక్కలకు యాంటీరేబిస్ వ్యాక్సిన్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మమత, వెటర్నరీ అసిస్టెంట్ సుష్మ, విజయ్, బాబు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేడు కలెక్టరేట్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీలారామ్మూర్తి కోరారు.నేరేడుచర్లలోని భవన నిర్మాణ కార్మికుల భవన్‌లో గురువారం ఆయన మాట్లాడారు.భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డులోని పెండింగ్ క్లెయిమ్‌లు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.అవినీతికి పాల్పడుతున్న అధికారులను తొలగించాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కేటాయించబడ్డ రూ.1800 కోట్లు కార్మికుల కోసమే ఖర్చు చేయాలన్నారు.సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల మేరకు ప్రతి కార్మికునికి ఒక మోటార్‌సైకిల్ ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు మౌలిక వసతులతో కూడిన అడ్డాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి భవన నిర్మాణ కార్మికునికి ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు.

మండల వ్యాప్తంగా జీజేఆర్ కప్ క్రీడల ప్రారంభం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంతో పాటు, మండలంలోని వివిధ గ్రామాల్లో జీజేఆర్ కప్ క్రీడలు గురువారం ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం, మాచారం, దుపహాడ్, లింగాల గ్రామాల్లో క్రీడల ప్రారంభానికి మంత్రి జగదీశ్‌రెడ్డి కుమారుడు వేమన్‌రెడ్డి హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో ఉత్తేజం నింపేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్, జిల్లా పార్టీ నాయకులు మామిడి అంజయ్య, జిల్లా మహిళా నాయకురాలు గార్లపాటి స్వర్ణ, పిఏసిఎస్ చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కొండ జానకిరాములు, సర్పంచులు షేక్ షరీఫుద్దీన్, బొల్లక సైదమ్మ బొబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

14న ఐఎన్‌టీయూసీ సదస్సు

సూర్యాపేట : కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ ఈనెల 14న జిల్లా కేంద్రంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న పిలుపునిచ్చారు.గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన తెలంగాణ కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, ఐఎన్‌టీయూసీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ బంటు చుక్కయ్యగౌడ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, రాంబాబు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్‌వన్

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి అని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు.గురువారం మండలపరిధిలోని గుట్టకిందితండాలో జిల్లా కలెక్టర్, పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు తన బృందం ఆధ్వర్యంలో పాటల రూపంలో అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ మేరకు వృద్ధాప్య,వితంతువు,వికలాంగులు,ఒంటరి మహిళా, పెన్షన్,బీడీ కార్మికులు, చేనేత పెన్షన్ ప్రభుత్వం ఇవ్వడం ద్వారా అందరికీ ఆసరా అవుతుందన్నారు.కల్యాణలక్ష్మి,షాదీముబారక్,కేసీఆర్ కిట్లు, రైతుబంధు,రైతుబీమా, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ,నిరంతర విద్యుత్, హరితహారం దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలోనే అమలవుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు గంట భిక్షపతి,శంకర్,శ్రవణ్,సాయి, స్రవంతి, నిర్మల,రాధ, ప్రియదర్శిని,ఇందిర పాల్గొన్నారు.

సమీకృత వాణిజ్య భవనం ఎక్కడ?

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్లలో అట్టహాసంగా శంకుస్థాపన చేసిన సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని అర్ధాంతరంగా నిలిపివేశారని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.గురువారం నేరేడుచర్లలోని జాన్‌పహాడ్ రోడ్డులో అసంపూర్తిగా ఉన్న సమీకృత మార్కెట్ సముదాయాన్ని సందర్శించి, పునాదులలో బీఎస్పీ బృందంతో కూర్చొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీకృత వాణిజ్య భవన నిర్మాణం ఆగిపోతానికి కోర్టు కారణమని అబద్ధాలు చెబుతున్నారని,సాక్షాత్తు రాష్ట్ర మంత్రి, ఒక రాజ్యసభ సభ్యుడు, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన చేసిన దానికే దిక్కు మొక్కు లేకుండా పోయిందన్నారు.రూ.1.90కోట్ల నిధులు మంజూరు చేసి ఏమీ తెలియనట్టుగా స్థలం మాజీ యజమానిని రెచ్చగొట్టి కోర్టుకు కేసు వేయించి చోద్యం చూస్తున్నారని ఆరోపించారు.నేరేడుచర్ల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.కోట్లు మంజూరు చేస్తున్నట్టు పత్రికా ప్రకటనలు గుప్పిస్తున్నారే కానీ, అభివృద్ధి ఎక్కడో చూపించాలని డిమాండ్ చేశారు.మారుమూల గ్రామాలకు శ్మశానవాటికలు నిర్మిస్తే, మున్సిపాలిటీ రూపాంతరం చెందిన నేరేడుచర్ల శ్మశానవాటికను ఒకసారి సందర్శిస్తానికి రావాలని బీఆర్ఎస్ నాయకత్వాన్ని కోరారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే, సమీకృత మార్కెట్‌ను,శ్మశానవాటికను,బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు.ఆర్భాటంగా ప్రారంభించిన మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికి తాగు నీరందించే ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బొల్లగాని సుబ్బుగౌడ్,ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి, పట్టణ అధ్యక్షులు కర్రి సతీష్‌రెడ్డి, పట్టణ ప్రధానకార్యదర్శి ఉప్పతల నవీన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్

నవతెలంగాణ-సూర్యాపేట

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ అని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు.మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఆమె పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ దేశ పరిపాలనలో అనేక మంత్రి పదవులు నిర్వహించి సమర్ధవంతంగా పనిచేసి పదవులకు వన్నె తెచ్చారని కొనియాడారు.జీవితాంతం బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి మరువలేనిదన్నారు.బలహీన వర్గాల ప్రజలు ఐక్యమత్యంతో నడుచుకుంటూ వారు చూపిన మార్గంలో పయనించాలని కోరారు. అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ చూపిన బాటలో మంత్రి జగదీశ్‌రెడ్డి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జెడ్పీటీసీ జీడిభిక్షం,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు చింతలపాటి చిన శ్రీరాములు, ఎంఆర్‌పీఎస్ నాయకులు యాతాకుల రాజయ్య, బోడ శ్రీరాములు, న్యాయవాది తల్లమల్ల హస్సేన్, కేవీపీఎస్ నాయకులు కోట గోపి, కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి దయానందరాణి పాల్గొన్నారు.

హక్కుల సాధన కోసం గీత కార్మికులు పోరాడాలి

నవతెలంగాణ-మోటకొండూర్

గీత కార్మికుల తమ న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి బొడిగె భిక్షపతి,కోలకృష్ణగౌడ్ అన్నారు.గురువారం మండలకేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడారు.గత అక్టోబర్ మాసంలో యాదగిరిగుట్ట పట్టణంలో జరిగిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను పురస్కరించుకొని జరిపిన గీత కార్మికుల భారీ బహిరంగ సభ ప్రభావంతో మునుగోడు ఉపఎన్నికల సమయంలో గౌడ ఆత్మీయసమ్మేళనం నిర్వహించారన్నారు.మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రాష్ట్రంలోని కల్లు గీత కార్మికులకు,గౌడ సోదరులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షులు తండా పాండురంగయ్యగౌడ్,సొసైటీ అధ్యక్షులు గాజుల బాలరాజుగౌడ్, బుడిగ పెంటయ్యగౌడ్ ,వెంకన్నగౌడ్, రుద్రబోయిన మల్లేశ్,బొల్లేపల్లి సత్తయ్య, రుద్రబోయిన బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా ఎజాజ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా ఎజాజ్ రెండవసారి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ మజర్ ఆధ్వర్యంలో, ఏజాజ్ ని ఆలేర్ పట్టణంలో గురువారం కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలో ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులను ప్రతి ఒక్కరూ గుర్తించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

మానసిక వికలాంగులను ప్రతి ఒక్కరూ గుర్తించి ఆదుకోవాలని శ్రేష్ట హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ స్రవంతి మీసాలా అన్నారు.గురువారం స్థానిక ఐదవవార్డు దురాజ్‌పల్లిలోని ఆలేటి ఆటం ఆశ్రమంలో మానసిక వికలాంగులకు శ్రేష్ట హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె నిర్వహించి మాట్లాడారు. కొంతకాలంగా మానసిక వికలాంగులు నివాసం ఉంటున్న విషయం తెలుసుకుని వారి ఆరోగ్యం కోసం 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో అవసరం ఉన్న వారికి నెల రోజులకు సరిపడా మందులను ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం మానసిక వికలాంగుల అందరికి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రేష్ట హాస్పిటల్ సిబ్బంది,ఆలేటి ఆటం నిర్వాహకురాలు వనజ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సూర్యాపేట పట్టణంలోని శివజ్యోతి ఆస్పత్రిలో తొంటి నరానికి శస్త్ర చికిత్స నిర్వహించుకుని చికిత్స పొందుతున్న ఎంపీపీ నెమ్మాది భిక్షంను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పని పద్మ జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, నల్గొండ జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకన్న, తెలంగాణ వర్కింగ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అయితబోయిన రాంబాబుగౌడ్, మంత్రి జగదీశ్‌రెడ్డి పిఏ బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండలంలోని దోసపహాడ్ ఎంపీటీసీ గద్దల నాగరాజు తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

పెద్దులు మృతి బాధాకరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పెద్దులు మృతి బాధాకరమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిన్నపంగి నరసయ్య అన్నారు. మండలంలోని చీదెళ్ల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కొండమీది పెద్దులు గురువారం మృతి చెందారు. పార్టీ సీనియర్ నాయకులు గుర్రం గోపాల్ రెడ్డితో కలిసి ఆయన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘంలో 50 ఏండ్లు కూలీల హక్కుల కోసం వేతనాల పెంపు కొరకు పోరాడిన నాయకుడు పెద్దులు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కొండమీది రాములు, నాయకులు కొండమీది గోపయ్య, చినపంగి లచ్చయ్య, కొండమీది వెంకన్న, చినపంగి వెంకన్న వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నివాళులు

పెద్దులు మరణించిన విషయం తెలుసుకొని ఆయన మృతదేహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, జిల్లా నాయకులు మామిడి అంజయ్యతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో బీసీ సెల్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య, పందుల నాగరాజుగౌడ్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బాలుమల్లు రవియాదవ్, మహేష్, నరేష్, రామకృష్ణ, సతీష్, యూత్ అధ్యక్షులు వెంకటేష్, తదితరులు ఉన్నారు.

స్వీపర్లను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్వీపర్లను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ స్కూల్ స్వీపర్ల సంఘం అధ్యక్షుడు పరుశరామ్ అన్నారు.గురువారం స్థానిక జెడ్పీ కార్యాలయ ఆవరణలో స్కూల్ స్వీపర్ల సమస్యల పరిష్కరించాలని కోరుతూ చేపట్టి నిరాహార దీక్ష ఏడో రోజుకు చేరింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ స్వీపర్ల కనీస వేతనం రూ.21వేలివ్వాలని కోరారు.ఇప్పటివరకు ఉన్న పాత బకాయిలు సుమారు రెండు రూ.2,33112 వెంటనే విడుదల చేయాలని కోరారు.61 ఏండ్లు నిండిన వారికి జీవో నెంబర్ 45 ప్రకారం 15 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని పేర్కొన్నారు.నెలకు రూ.10 వేల పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలలో స్వీపర్లకు నియామకం చేపట్టాలని సర్వీస్‌లో ఉండి చనిపోయిన వారి కుటుంబాలను ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని తెలిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల పాలనలో జరిగిన అన్యాయమే మళ్లీ జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ స్వీపర్లకు అన్యాయం చేయొద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నెమ్మది నాగేశ్వరరావు,సెక్రెటరీ రసూల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్.జానకి,కార్యవర్గ సభ్యులు పి.రమేశ్, ఎస్.కె.జాని, మదార్, వెంకటేశ్వర్లు, మరియమ్మ, కోటమ్మ, లింగమ్మ, లచ్చీరాంనాయక్, తాపూరియా పాల్గొన్నారు.

ప్రముఖుల ఫ్లెక్సీకి పాలాభిషేకం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట ప్రాంతానికి నూతన మెడికల్ కాలేజీ మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ప్రభుత్వ విప్, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీ మంజూరు కోసం ప్రభుత్వ విప్ గొంగిడి మహేందర్‌రెడ్డి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, మాజీ పట్టణ అధ్యక్షులుమొరిగాడి వెంకటేష్‌గౌడ్, 6 వార్డ్ కౌన్సిలర్ రాయపురం నరసింహులు, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఏ.బాలస్వామి,ఆత్మ కమిటీ చైర్మెన్ జెల్లి నర్సింహులు,మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, ముదిగొండ శ్రీకాంత్, కూతాటి అంజన్, సంతోష్, పూల శ్రవణ్, బింగిగణేష్, బెదరకోట దుర్గేష్, జింకల రామకృష్ణ, మడిశెట్టి హిమేందర్, బోడ మహేష్ పాల్గొన్నారు.

జస్టిస్ ఉజ్వల్‌ను కలిసిన పరమేశ్వర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సుప్రీంకోర్టు జడ్జిగా నియమితులైన,తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ ఉజ్జల్ బియాన్‌ను గురువారం ఆలేరు మాజీ జెడ్పీటీసీ, న్యాయవాది బోట్ల పరమేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిశారు.పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ పాల్గొన్నారు.